

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గద్దమీది బాలరాజు | సోమవారం 11-05-2026 | సంపుటి - 27 | సంచిక -349 | రూ : 4 | పేజీలు: 8



## మా ప్రాజెక్టులపై దృష్టి పెట్టండి

- రాష్ట్రం కోసం 2 గంటలు కేటాయించండి
- సమీక్షించి మా ప్రాజెక్టులకు అనుమతులిస్తే దేశ జీడీపీకి తెలంగాణ 10 శాతం తిరిగిస్తుంది
- వికసిత్ భారత్‌కు ఊతమవుతుంది
- మెట్రో నగరాల్లో కీలక ప్రాజెక్టుల కోసం సింగిల్ విండో విధానం పెట్టండి
- ప్రధాని మోదీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో



# తెలంగాణ భాజపాదే..

- కాంగ్రెస్, భారాస విఫల వాగ్దానాలతో రాష్ట్ర ప్రజల్లో సహనం నశించింది
- ప్రపంచవ్యాప్తంగా ఇంధన విపత్తు నెలకొంది
- అందరూ పొదుపుగా వాడుకోవాలి
- రసాయన ఎరువుల స్థానంలో సేంద్రియ ఎరువులు వాడాలి
- ఏడాదిపాటు ఎవరూ బంగారం కొనొద్దని సూచన
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ బహిరంగ సభలో ప్రధాని మోదీ

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్, భారాస విఫల వాగ్దానాలు, కుటుంబ రాజకీయాలతో ప్రజల్లో సహనం నశించిందని, ఇక్కడి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని... ఇక వచ్చేది భాజపా ప్రభుత్వమే అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 'భాజపాతోనే వికసిత్ తెలంగాణ సాధ్యమవుతుంది. ఈ రాష్ట్రాన్ని కొత్త ఆలోచనలు, విజన్, సంకల్పంతో నడిపిస్తాం. బెంగాల్ విజయం అనంతరం..రాష్ట్రంలో భాజపా సర్కార్ వస్తుందని తెలంగాణ వ్యాప్తంగా చెబుతున్నారు' అని పేర్కొన్నారు. తెలంగాణలో భాజపా జెండా

తరువాయి 2లో

## విజయ్‌కి స్టాలిన్ చురకలు

## "ఖజానా ఖాళీ" అని సాకులు చెప్పొద్దు!

- తమిళనాడు నూతన సీఎం విజయ్‌కు మాజీ సీఎం స్టాలిన్ అభినందనలు
- రూ.10 లక్షల కోట్ల అప్పు ఆరోపణలను ఖండించిన స్టాలిన్
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే విజయ్ హామీలు ఇచ్చారని విమర్శ
- త్వరలోనే పాలనలోని సూక్ష్మాలను నేర్చుకుంటారని ఆశిస్తున్నట్లు వ్యాఖ్య

2లో





## ఆత్మీయ కలయిక.. అనుభూతుల వేదిక

- ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటికి ప్రధాని మోదీ
- వారి కుటుంబంతో కలసి సీతారాములకు ప్రత్యేక పూజలు
- చంద్రబాబు, లోకేశ్‌లతో సుదీర్ఘ భేటీ
- గంటా పది నిమిషాలపాటు అక్కడే గడిపిన ప్రధాని

అమరావతి, హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి వెళ్లారు. సాయంత్రం 5.15 గంటలకు జూబ్లీహిల్స్‌లోని చంద్రబాబు ఇంటికి చేరుకున్న ప్రధాని గంటా పది నిమిషాలు అక్కడ ఉన్నారు. తమ నివాసానికి వచ్చిన ప్రధాని మోదీకి చంద్రబాబు పుష్పగుచ్ఛం అందజేయగా, లోకేశ్ మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించి ఆత్మీయ స్వాగతం పలికారు. చంద్రబాబు ఇంట్లోని రామమందిరం వద్ద మోదీ ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి, లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి, వారి కుమారుడు దేవాంశ్‌లను ప్రధాని ఆప్యాయంగా పలకరించారు. యోగక్షేమాలు తెలుసుకున్నారు. దేవాంశ్‌తో ప్రధాని సరదాగా సంభాషించారు. ఆశీస్సులు అందజేశారు. అనంతరం చంద్రబాబు, లోకేశ్‌లతో ప్రధాని ప్రత్యేకంగా సమావేశమై వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని చేస్తున్న సాయానికి చంద్రబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ వంటలతో

తరువాయి 2లో

## స్థిరాస్తి రంగంలో సాంకేతిక విప్లవం

- వ్యయ ఒత్తిళ్లు, కఠిన నిబంధనలే కారణం
- ఫిక్కీకేపీఎంజీ నివేదిక



డిజిటల్, డేటా ఆధారిత సాంకేతికతలను మన దేశ స్థిరాస్తి రంగం వేగంగా అందిపుచ్చుకుంటోందని ఫిక్కీకేపీఎంజీ నివేదిక తెలిపింది. పెరుగుతున్న ఖర్చులు, కఠినమైన నియంత్రణ సంస్థల నిబంధనలే ఇందుకు కారణమని వెల్లడించింది. 'రీఇమాజినింగ్ ఇండియాస్ రియల్ ఎస్టేట్ ల్యాండ్‌స్కేప్ ది రోల్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ వాల్యూ చెయిన్ ట్రాన్స్‌ఫర్మేషన్' పేరిట ఈ సంయుక్త నివేదికను సంస్థలు వెలువరించాయి. 2025 నాటికి దేశ స్థిరాస్తి మార్కెట్ విలువ 650 బిలియన్ డాలర్లు

తరువాయి 2లో

## అసోం ముఖ్యమంత్రిగా మళ్లీ హిమంత బిశ్వ శర్మ

- అస్సాం ముఖ్యమంత్రిగా రెండోసారి
- మే 12న గౌహతిలో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమం
- బీజేపీ, ఎన్డీఏ శాసనసభా పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో ఈ పరిణామం

2లో



## డీఎంకేకు కాంగ్రెస్ ద్రోహం

- అధికారం కోసం ఎంతటి మిత్రుడికైనా వెన్నుపోటు పొడుస్తుందని ప్రధాని ఎద్దేవా
- సామాజిక పరివర్తన గల యువతతోనే వికసిత్ భారత్
- పార్టీ కార్యక్రమం, ఆర్ట్ ఆఫ్ లివింగ్ 45వ వార్షికోత్సవంలో మోదీ వెల్లడి




2లో

## ఈ ఏడాది యథావిధిగా ఇంటర్ ప్రవేశాలు

- పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్ విలీనంపై సమీక్షించిన సీఎం రేవంత్‌రెడ్డి
- భాగస్వాములతో విస్తృత సంప్రదింపులకు ఆదేశం
- శాసనసభలో చర్చ తర్వాతే నిర్ణయం

2లో



# ఆత్మీయ కలయిక.. అనుభూతుల వేదిక

అమరావతి, హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి వెళ్లారు. సాయంత్రం 5.15 గంటలకు జూబ్లీహిల్స్‌లోని చంద్రబాబు ఇంటికి చేరుకున్న ప్రధాని గంటా పది నిమిషాలు అక్కడ ఉన్నారు. తమ నివాసానికి వచ్చిన ప్రధాని మోదీకి చంద్రబాబు పుష్పగుచ్ఛం అందజేయగా, లోకేశ్ మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించి ఆత్మీయ స్వాగతం పలికారు. చంద్రబాబు ఇంట్లోని రామమందిరం వద్ద మోదీ ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి, లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి, వారి కుమారుడు దేవాంశ్‌లను ప్రధాని ఆప్యాయంగా పలకరించారు. యోగక్షేమాలు తెలుసుకున్నారు. దేవాంశ్‌తో ప్రధాని సరదాగా సంభాషించారు. ఆశీస్సులు అందజేశారు. అనంతరం చంద్రబాబు, లోకేశ్‌లతో ప్రధాని ప్రత్యేకంగా సమావేశమై వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని చేస్తున్న సాయానికి చంద్రబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ వంటలతో ప్రధానికి తేనీటి విందు ఇచ్చారు. రాష్ట్ర ఆధ్యాత్మిక, చేనేత కళా వైభవానికి గుర్తుగా.. వెంకటగిరి చేనేత కళాకారులతో జామ్దానీ నేతతో శ్రీవేంకటేశ్వరస్వామిని కీర్తించే శ్లోకంతో ప్రత్యేకంగా తయారు చేయించిన చిత్రపటాన్ని మోదీకి బహూకరించారు. చంద్రబాబు ఇంటికి వెళ్లడం, ఆయన కుటుంబ సభ్యుల్ని కలవడంపై ప్రధాని సంతోషం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి వెళ్లి, వారిని, కుటుంబ సభ్యులను కలిశాను. వారిని కలవడం చాలా సంతోషాన్నిచ్చింది' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

**వెల్లివిరిసిన నవ్వులు**

ప్రధాని మోదీ, చంద్రబాబు, లోకేశ్ మధ్య సమావేశం ఆద్యంతం ఆహ్లాదకరంగా జరిగింది. సరదా సంభాషణలతో, చలోక్తులతో నవ్వులు వెల్లివిరిశాయి. ప్రధాని సీఎం నివాసంలోకి అడుగు పెడుతూనే ఒక ఫొటోను చూసి ఏడాది క్రితం అనుభవాలను గుర్తు చేసుకున్నారు. లోకేశ్ యువగళం పాదయాత్రపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఏడాది క్రితం దిల్లీలో ప్రధాని మోదీ ఆవిష్కరించారు. అప్పటి ఫొటోను ఫ్రేమ్ చేయించి, దానిలో యువగళం కాఫీ టేబుల్ బుక్‌ను కూడా లోకేశ్ భద్రపరిచారు. అది సీఎం ఇంట్లోకి వెళ్లే ముందు కనిపిస్తుంది. ప్రధాని ఆ ఫొటో చూసి అప్పటి సంగతులు గుర్తు చేశారు. ప్రధాని రామమందిరం వద్ద పూజలు చేస్తున్నప్పుడు.. దశాబ్దాల కిందటి ఆ పంచలోహ విగ్రహాలను ఎన్టీఆర్ తమకు ఇచ్చారని చంద్రబాబు వివరించారు.

**ప్రధాని ఆదర్శం**

ప్రధానితో సమావేశంలో లోకేశ్ ఫిట్‌నెస్‌పై ఆసక్తికర సంభాషణ జరిగింది. లోకేశ్ ఇలా స్లిమ్‌గా, ఫిట్‌గా మారడానికి ప్రధానే కారణమని చంద్రబాబు తెలిపారు. తొలిసారి ప్రధానిని కలసిన అనంతరం లోకేశ్ ఫిట్‌నెస్, డైట్‌పై శ్రద్ధ పెట్టారని సీఎం తెలిపారు. '75 ఏళ్ల వయసులో మీరు పాటించే ఆరోగ్య సూత్రాలు, శారీరక దృఢత్వం నాకు స్ఫూర్తి. మరింత ఫిట్‌గా మారతాను' అని లోకేశ్ పేర్కొన్నారు. ప్రధాని పని విధానం, చురుకుదనం చూస్తుంటే 25 ఏళ్ల వయసున్న ముగ్గురు వ్యక్తులు ఆయనలో ఉన్నట్టుగా అనిపిస్తుందని తెలిపారు. ఇంతకంటే బరువు తగ్గొద్దని లోకేశ్‌కి ప్రధాని సలహా ఇచ్చారు.

**లోకేశ్‌పై ప్రత్యేక వాత్సల్యం**

లోకేశ్‌పై ప్రధాని మోదీ ప్రత్యేక వాత్సల్యం కనబరుస్తున్నారు. లోకేశ్‌ను కుటుంబంతో సహా దిల్లీలోని తన ఇంటికి ఆహ్వానించారు. ఆయన వెళ్లకపోవడంతో రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభోత్సవ వేదికపై.. 'నీకెన్నిసార్లు చెప్పాలి.. నన్ను కలవడానికి రావా' అని లోకేశ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. త్వరలోనే కుటుంబ సమేతంగా దిల్లీ వస్తానని బదులిచ్చిన లోకేశ్ ఆ తర్వాత భార్య బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌తో కలసి దిల్లీ వెళ్లారు. ప్రధాని వారికి 2 గంటల సమయం కేటాయించి కుటుంబం యోగక్షేమాలు, దేవాంశ్ చదువు సహా అన్ని వివరాలు తెలుసుకున్నారు.

*** మా కుటుంబానికి మధుర జ్ఞాపకం: చంద్రబాబు**

ప్రధాని నరేంద్ర మోదీ తమ ఇంటికి రావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతోషం వ్యక్తంచేశారు. 'ప్రధాని నరేంద్ర మోదీకి ఆతిథ్యమివ్వడం మాకు లభించిన గొప్ప గౌరవం. ఇది మా కుటుంబానికి ఎప్పటికీ ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోయే సాయంత్రం. ఆప్యాయత, అనురాగాలతో ప్రధాని మాతో గడిపిన ఈ సందర్భం మాకెంతో ప్రత్యేకం' అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు.

*** ప్రధానితో గడపడం గొప్ప అనుభూతి: లోకేశ్**

'ప్రధాని మోదీకి హైదరాబాద్‌లోని మా నివాసంలో స్వాగతం పలికే అవకాశం లభించడం గొప్ప గౌరవం. మా కుటుంబంపై వారు చూపిన ఆప్యాయత, అనురాగం, అందించిన ఆశీస్సులకు కృతజ్ఞతలు. మా కుటుంబంలోని మూడు తరాల సభ్యులం వారితో గడపడం మర్చిపోలేని అనుభూతి. దేవాంశ్‌కు ప్రధాని ప్రోత్సాహం, ఆశీస్సులు ఒక వరం' అని లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# స్థిరాస్తి రంగంలో సాంకేతిక విప్లవం

డిజిటల్, డేటా ఆధారిత సాంకేతికతలను మన దేశ స్థిరాస్తి రంగం వేగంగా అందిపుచ్చుకుంటోందని ఫిక్కీ-కేపీఎంజీ నివేదిక తెలిపింది. పెరుగుతున్న ఖర్చులు, కఠినమైన నియంత్రణ సంస్థల నిబంధనలే ఇందుకు కారణమని వెల్లడించింది. 'రీఇమాజినింగ్ ఇండియాస్ రియల్ ఎస్టేట్ ల్యాండ్‌స్కేప్ ది రోల్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ వాల్యూ చెయిన్ ట్రాన్స్‌ఫర్మేషన్' పేరిట ఈ సంయుక్త నివేదికను సంస్థలు వెలువరించాయి. 2025 నాటికి దేశ స్థిరాస్తి మార్కెట్ విలువ 650 బిలియన్ డాలర్లు (సుమారు రూ.61.10 లక్షల కోట్లు)గా ఉండగా, 2047కి 5.8 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.545 లక్షల కోట్ల)కు చేరుతుందని అంచనా. రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లు (రీట్స్), ఇన్విట్‌ల ద్వారా ఇప్పటికే 16 బి.డాలర్ల (సుమారు రూ.1.50 లక్షల కోట్ల)కు పైగా నిధులు ఈ రంగంలోకి వచ్చాయి. సాంకేతికత అవసరాలకు ప్రధాన కారణాలు: నిర్మాణ సామగ్రి, ఇతర ఖర్చులు పెరుగుతున్న తరుణంలో, నిర్వహణ సామర్థ్యాలు పెంచుకోవాలని కంపెనీలు భావిస్తున్నాయి. కఠినమైన నియంత్రణ నిబంధనలు, నిర్మాణంలో నిర్దేశిత గడువులను పాటించడం కంపెనీలకు కష్టతరంగా మారుతోంది. అంతర్జాతీయ, సంస్థాగత పెట్టుబడుదారులు కంపెనీల నుంచి పారదర్శకతను ఆశించడం కూడా కారణమే. ప్రస్తుత తరం గృహ కొనుగోలుదార్లు, డిజిటల్ పద్ధతుల్లో సమాచారాన్ని పొందుతూ, మెరుగైన వివరాలను కోరుకుంటున్నారు.

> స్థలం ఎంపిక, డిజైన్, నిర్మాణ పద్ధతులు, అమ్మకాలు, ఆస్తుల నిర్వహణ వంటి ప్రతి దశలోనూ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోంది.
> కాగితం ఆధారిత పాత పద్ధతుల నుంచి కంపెనీలు ప్రస్తుతం ప్రాప్‌టెక్ వైపు మళ్లుతున్నాయి.
> భారతీయులు ఆస్తుల కొనుగోలును కేవలం ఒక లావాదేవీగా కాకుండా, అన్వేషణ నుంచి డాక్యుమెంటేషన్, ఫైనాన్సింగ్ వరకు సరళమైన డిజిటల్ ప్రయాణంగా మారాలని అభిలషిస్తున్నారని స్క్వేర్ యార్డ్స్ సహవ్యవస్థాపకుడు హితేశ్ సింగ్లా అభిప్రాయపడ్డారు. సాంకేతికత వల్ల అసంఘటితంగా ఉన్న స్థిరాస్తి రంగంలో పారదర్శకత, వేగం, జవాబుదారీతనం పెరుగుతున్నాయని వివరించారు.

# ఈ ఏడాది యథావిధిగా ఇంటర్ ప్రవేశాలు

హైదరాబాద్: ఈ ఏడాది యథావిధిగా ఇంటర్మీడియట్ ప్రవేశాలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రవేశాలకు సమయం తక్కువగా ఉండడం.. ఇంటర్మీడియట్‌ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియకు పలు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండడంతో విద్యార్థుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా వెంటనే ప్రవేశాల ప్రక్రియను చేపట్టాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్‌ను రద్దుచేసి సీబీఎస్ఈలో ఉన్నట్లుగానే 11, 12 తరగతులు నిర్వహించాలని.. ఫలితంగా డ్రాపౌట్ల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. సీబీఎస్ఈతోపాటు మెజారిటీ రాష్ట్రాలు 11, 12 తరగతుల విధానాన్ని అనుసరిస్తున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం ఇంటర్మీడియట్ విద్య వేరుగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి వరకు చదివిన విద్యార్థుల్లో అత్యధికులు ఆ తర్వాత ఇంటర్మీడియట్‌కు వేరుగా ఉన్న కళాశాలల్లో చేరడం లేదు. అప్పటితో విద్యను నిలిపివేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్‌ను వేరుగా కాకుండా 11, 12 తరగతులుగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో అధికారులకు సూచించారు. ఇదే అంశాన్ని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సైతం తన నివేదికలో పేర్కొంది. ఇటీవల ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలను నిలిపివేస్తూ అధికారులు ప్రకటన విడుదల చేయడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, సీఎం సెక్రటరీ మాణిక్‌రాజ్, విద్యాశాఖ కమిషనర్ యోగితా రాణాలతో చర్చించారు. విలీనంతో ముడిపడిన పలు సాంకేతిక సమస్యలను లోతుగా అధ్యయనం చేయాల్సి ఉన్నందున ఈ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించారు. విలీన ప్రక్రియకు సంబంధించి భాగస్వాములతో విస్తృతంగా సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై నియమించిన కమిటీ అధ్యయనంచేసి నివేదిక సమర్పించాలని సూచించారు. అనంతరం శాసనసభలో చర్చించి తుది నిర్ణయం తీసుకుందామని సీఎం స్పష్టం చేశారు.

# మా ప్రాజెక్టులపై దృష్టి పెట్టండి

హైదరాబాద్: రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలని, రెండు గంటలు సమయం కేటాయించి సమీక్షించి వేగంగా అనుమతులిస్తే దేశ జీడీపీకి 10 శాతం తెలంగాణ తిరిగిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. 'తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతిస్తే వికసిత్ భారత్‌కు ఊతమవుతుంది. రాష్ట్రానికి సంబంధించిన కొన్ని ప్రాజెక్టులకు అత్యవసర అనుమతులు కీలకం. ఈ విషయంలో నేను మిమ్మల్ని, కేంద్ర మంత్రులను అనేకసార్లు కలిశా' అని వివరించారు. మెట్రో రైలు, రీజినల్ రింగ్ రోడ్, ఫ్యూచర్‌సిటీ, మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. హైదరాబాద్‌లోని హెచ్.ఐ.సి.సి.లో ఆదివారం ప్రధాని చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగ్గా... ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 'పదేళ్లలో తెలంగాణను దేశానికి రోల్ మోడల్‌గా నిలబెడతాం. నాటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ సహకారంతో ముఖ్యమంత్రిగా మీరు గుజరాత్ మోడల్‌ను అభివృద్ధి చేశారు. ఆయన స్ఫూర్తితో మీరు నాకు పూర్తి సహకారం అందిస్తారని విశ్వసిస్తున్నా. ఆయన నాడు గుజరాత్‌కు ఎలా సహకరించారో, ఇప్పుడు తెలంగాణకు మీరు చేయూతనివ్వండి. గుజరాత్‌కు ఇచ్చినట్లుగా తెలంగాణకు నిధులు ఇవ్వండి' అని ప్రధాని మోదీని కోరారు. "ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు. ఎన్నికలయ్యాక అందరి దృష్టి అభివృద్ధిపైనే. ఇది కేంద్ర సర్కార్ కార్యక్రమం కాదు.. వికాస్ ఉత్సవం.. తెలంగాణ వికాస్ ఉత్సవం. తెలంగాణ వికసిస్తే దేశం వికసిస్తుంది' అని సీఎం రేవంత్ అన్నారు. "దేశం విషయంలో మీతో మేం కలిసే ఉన్నాం. మీరు వికసిత్ భారత్ 2047 రూపొందించి భారత్‌ను 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి శ్రీకారం చుడితే, మేము తెలంగాణ రైజింగ్ 2047తో పని చేస్తున్నాం. తెలంగాణ 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీ, 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడానికి కేంద్రం సహకరించాలి. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తవగానే తెలంగాణకు వచ్చారు. రాజకీయాలు మాట్లాడం. మనం అభివృద్ధిపై దృష్టి సారించాలి. తెలంగాణను మొదటి స్థానంలో నిలిపేందుకు మేం ప్రయత్నిస్తున్నాం. దేశ జనాభాలో 3 శాతం కంటే తక్కువగా ఉన్న తెలంగాణ.. జీడీపీలో 5 శాతం సమకూరుస్తోంది. 2047 నాటికి ఇది 10 శాతంగా ఉండాలన్న లక్ష్యానికి కేంద్రం అన్ని విధాలా సహకరించాలి" అని ప్రధాని మోదీకి సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు.

# అసోం ముఖ్యమంత్రిగా మళ్లీ హిమంత బిశ్వ శర్మ

అస్సాం: ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత హిమంత బిశ్వ శర్మ రెండోసారి బాధ్యతలు చేపట్టనున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 164(1) ప్రకారం ఆయన్ను సీఎంగా నియమిస్తున్నట్లు గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆదివారం అధికారికంగా ప్రకటించారు. మే 12న ఉదయం 11:40 గంటలకు గౌహతిలోని ఖానాపరా వెటర్నరీ కాలేజ్ మైదానంలో హిమంత ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రవి కోట ఉత్తర్వులు జారీ చేశారు. అంతకుముందు, హిమంత బిశ్వ శర్మ రాజ్ భవన్‌లో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని కోరారు. ఆదివారం గౌహతిలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో హిమంతను శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ కేంద్ర పరిశీలకులుగా కేంద్ర మంత్రి జేపీ నడ్డా, హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎన్డీఏ శాసనసభాపక్ష నేతగా హిమంత పేరును నడ్డా ప్రకటించారు. అసోం గణ పరిషత్ (ఏజీపీ), బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీపీఎఫ్) వంటి మిత్రపక్షాలు కూడా ఆయన నాయకత్వానికి మద్దతు తెలిపాయి. ఇటీవల ముగిసిన అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి స్పష్టమైన మెజారిటీ సాధించిన విషయం తెలిసిందే.

# తెలంగాణ భాజపాదే..

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్, భారాస విఫల వాగ్దానాలు, కుటుంబ రాజకీయాలతో ప్రజల్లో సహనం నశించిందని, ఇక్కడి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని... ఇక వచ్చేది భాజపా ప్రభుత్వమే అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 'భాజపాతోనే వికసిత్ తెలంగాణ సాధ్యమవుతుంది. ఈ రాష్ట్రాన్ని కొత్త ఆలోచనలు, విజన్, సంకల్పంతో నడిపిస్తాం. బెంగాల్ విజయం అనంతరం.. రాష్ట్రంలో భాజపా సర్కార్ వస్తుందని తెలంగాణ వ్యాప్తంగా చెబుతున్నారు' అని పేర్కొన్నారు. తెలంగాణలో భాజపా జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. దేశం కోసం చనిపోవడమే దేశభక్తి కాదని.. దేశం కోసం జీవించడం, కర్తవ్యం నిర్వహించడమూ దేశభక్తే అవుతుందని అన్నారు. అభివృద్ధిలో భారత్ వేగంగా ముందుకు వెళ్తోందని తెలిపారు. "పశ్చిమబెంగాల్‌లో తొలిసారి గొప్ప మెజారిటీతో భాజపా సర్కారు అధికారంలోకి వచ్చింది. దేశంలో కాంగ్రెస్ అవినీతిని పెంచి, కుటుంబ పాలన, రాజ్యాంగ సంస్థల గొంతు కోసే ప్రయత్నం చేసింది. టీఎంసీ కాంగ్రెస్ నుంచి ఈ చెడు లక్షణాలు నేర్చుకుంది. లెఫ్ట్ పార్టీల తప్పుడు పనులు చూసి అలవాటు చేసుకుంది. అక్కడ తానాషాహీ నమూనాలో మొత్తం తొడేళ్లను నింపేసింది. ఆ రాష్ట్ర ప్రజలను బానిస తోడేళ్ల మధ్య బంధించింది. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆ రాజకీయాలను, తానాషాహీ నమూనాను ఓడించారు. ప్రజలు స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నారు. ఈ చరిత్రాత్మక విజయం దేశవ్యాప్త ఉత్సవం అయింది. ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ఏ గెలుపుపైనా ఇలాంటి చర్చ జరగలేదు. ఈ ఉత్సాహం తెలంగాణలోనూ కనిపిస్తోంది. దేశంలోని అన్ని ప్రాంతాల్లో భాజపాకు ప్రజాదరణ రోజురోజుకీ పెరుగుతోంది. అభివృద్ధి, సుపరిపాలన చూసి ఓటు వేస్తున్నారు.

*** అప్పట్లో భాజపాకు తెలంగాణ అండగా నిలిచింది**

దేశంలో అస్సాం నుంచి ఒడిశా వరకు.. బెంగాల్ నుంచి పుదుచ్చేరి వరకు ఎన్నికల్లో భాజపా విజయం.. భారత రాజకీయాల్లో పెద్దమార్పు. ప్రజలు వంశవాదం, కుటుంబవాదాన్ని కాదని.. విశ్వాసవాదాన్ని ఎన్నుకుంటున్నారు. భాజపా జెండా ఎత్తేందుకు సిద్ధంగా లేనిచోట.. ఇప్పుడు భాజపా ప్రభుత్వాలు ఏర్పాటవుతున్నాయి. పదేళ్ల క్రితం అస్సాంలో భాజపాకు కొందరే సభ్యులు ఉండేవారు. ఇప్పుడు వరుసగా మూడోసారి భాజపా, ఎన్డీయే సర్కారు వచ్చింది. పదేళ్ల క్రితం బెంగాల్‌లో ముగ్గురే ఎమ్మెల్యేలుండగా ఇప్పుడు ఆ సంఖ్య 200 దాటింది. భాజపాకు గతంలో తెలంగాణ గడ్డ అండగా నిలిచింది. అప్పట్లో లోక్‌సభలో పార్టీ ఎంపీలు ఇద్దరు ఉంటే.. అందులో ఒకరు తెలంగాణ నుంచి ఉన్నారు. ఇప్పుడు ఎనిమిది మంది ఉన్నారు. తెలంగాణలో భారీ మెజార్టీతో భాజపా సర్కారు ఏర్పాటవుతుందన్న నమ్మకం పార్టీ కార్యకర్తల్లో, ప్రజల్లో వచ్చింది.

# విజయ్‌కి స్టాలిన్ చురకలు: "ఖజానా ఖాళీ" అని సాకులు చెప్పొద్దు!

చెన్నై: తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో డీఎంకే అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూనే, తీవ్రమైన రాజకీయ విమర్శలతో కూడిన హెచ్చరికలు జారీ చేశారు. "తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే మీరు సంతకం చేసిన ఉత్తర్వులను కూడా నేను స్వాగతిస్తున్నాను. అయితే, వస్తూనే ప్రభుత్వం దగ్గర డబ్బు లేదని మాట్లాడటం మొదలుపెట్టవద్దు. అవన్నీ ఉన్నాయి. ప్రజలకు ఇవ్వాలన్న మనసు, పరిపాలనా దక్షత మాత్రమే కావాలి. గత ఐదేళ్లలో మేము కోవిడ్, వరదలు వంటి ఎన్నో సమస్యలను, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వివక్షను ఎదుర్కొని లెక్కలేనన్ని ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేశాం. 'గత ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్ల అప్పు చేసి, ఖజానాను ఖాళీ చేసి వెళ్లిపోయింది' అని మీ మొదటి ప్రసంగంలోనే ఆరోపించారు కదా. తమిళనాడు అప్పులు అనుమతించిన పరిధిలోనే ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి గత ఫిబ్రవరి బడ్జెట్‌లోనే మేము స్పష్టంగా చెప్పాం. ఆ విషయం మీకు తెలియదా? ఆ తర్వాతే కదా మీరు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చింది? మీకు ఓటు వేసిన ప్రజలను మళ్లీ తప్పుదోవ పట్టించి మోసం చేయకండి. 'ఆచరణ సాధ్యమైన వాటినే హామీలుగా ఇస్తాను' అని చెప్పి అధికారంలోకి వచ్చిన మీరు ఇప్పుడిప్పుడే ప్రభుత్వ పాలనలోకి అడుగు పెడుతున్నారు. త్వరలోనే, మాలాగా మీరు కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను ఎలా నెరవేర్చాలనే మెలకువలను నేర్చుకుంటారని నేను నమ్ముతున్నాను. ఓటు వేసిన ప్రజలతో పాటు, నేను కూడా అదే ఆశిస్తున్నాను. మీ పాలనలో తమిళనాడు అభివృద్ధి ప్రయాణం కొనసాగాలని మరోసారి ఆకాంక్షిస్తూ, నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అంటూ స్టాలిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# డీఎంకేకు కాంగ్రెస్ ద్రోహం

బెంగళూరు: అధికారం కోసం పాకులాడే కాంగ్రెస్ పార్టీ ఎంతటి మిత్రుడికైనా వెన్నుపోటు పొడవగలదని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. తమిళనాడులో తాజాగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కొత్త పార్టీతో పొత్తు కోసం మూడు దశాబ్దాలుగా మిత్రపక్షంగా ఉంటూ, యూపీఏకు అండగా ఉన్న డీఎంకేను కాదనుకొని ద్రోహానికి పాల్పడిందని దుయ్యబట్టారు. దిల్లీలోని ఆ పార్టీ అధిష్ఠానం తక్షణ అవసరాల కోసం ఇలాంటి రాజకీయ ఎకోసిస్టమ్‌ను అమలు చేస్తోందన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆదివారం బెంగళూరుకు వచ్చిన ప్రధాని మోదీ.. తొలుత విమానాశ్రయం సమీపంలో భాజపా రాష్ట్ర విభాగం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ప్రసంగించారు. తమిళనాడులో ఫలితాలు వచ్చి నాలుగైదు రోజులైనా ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వలేదని ఆరోపించే కాంగ్రెస్.. కేరళలో మెజార్టీ ఉన్నా ప్రభుత్వాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేకపోతోందని ప్రశ్నించారు. అధికారం విషయంలో కాంగ్రెస్ పరాన్నజీవిలా మారిందని విమర్శించారు. ఏడాదికో సీఎంను మార్చే అలవాటున్న కాంగ్రెస్ ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో ఇదే చేసిందని, తాజాగా కర్ణాటకలోనూ నాయకత్వ గొడవను తీర్చలేకపోతోందని ప్రధాని ఎద్దేవా చేశారు. మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లు వీగిపోయేందుకు కాంగ్రెస్సే కారణమైందని ఆరోపించారు.

# సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ ఎదుట సిపిఎం ధర్నా

**: జోగు ప్రకాష్..**

జనగామ, ప్రజాస్ఫూర్తి: జిల్లా రైతుల ధాన్యం, మొక్క జొన్నలను వెం టనే కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేస్తూ, కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల ని సిపిఎం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నేడు కలెక్టరేట్ ఎదుట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించ నున్నట్లు నాయకులు ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజాసంఘాల నాయకులు, అభిమాను లు, రైతులు, పార్టీ శ్రేణులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని పార్టీ నాయకత్వం తెలిపారు.

# ఘనంగా లక్ష నాగవల్లి దళార్చన



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట్ : పట్టణంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములలో భాగంగా మూడవ రోజు ఆదివారం వేద పండితులు ధరూరి రామానుజాచార్యుల ఆధ్వర్యం లో ఘనంగా లక్ష నాగవల్లి దళార్చన (తమలపాకులతో) నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి తెల్లవారుజామునే ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. స్వామి వారికి 11 పర్యా యాలు వేద పండితులు సామూహిక శ్రీరామ సహస్ర నామాలు పటిస్తూ లక్ష తమలపాకులతో స్వామికి పూజలు నిర్వహించారు. హనుమ జయంతి వేడుకల సందర్భంగా ధరూరి శ్రీనాధ చార్యులు ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనే యులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజుల పాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో భాగంగా మంగళ వారం ఐదవ రోజు హనుమ జయంతి సందర్భంగా ఉదయం 8 గంటల నుండి భానుపరి హనుమాన్ చాలీసా భక్త బృందం, హనుమాన్ దీక్ష భక్త బృందం, హను మాన్ చాలీసా పారాయణ భక్త బృందం చే 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా పారాయణం స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన, స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. తదుపరి ఆరగింపు మంగళా శాసనం, తీర్థ ప్రసాదాలు వినియోగంతో పాటు భక్తులం దరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పి లక్ష్మణరావు, అర్చకులు ధరూరి పవన్ కుమార్ ఆచార్యులు, ధరూరీ శ్రీనాథచార్యులు, శ్రీకాంత్ శర్మ, శ్రీనివాసచార్యులు, భక్తులు పబ్బా ప్రకాశరావు,పబ్బా రామమూర్తి, జయప్రద, కొత్త రజిని,పురం నాగరాజు, నాతాల కృష్ణారెడ్డి, దంతాల కొండల నాయుడు, తెడ్ల ప్రభాకర్ ,పల్లవి, తోట శ్రీనివాస్, లక్ష్మి, కందగట్ల రామకృష్ణ, యమ కిషోర్, నాగలక్ష్మి, మద్దేకుంట్ల లావణ్య, సతీష్, అన్నపూర్ణ, అరుణ, కనక లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


# త్వరలో ఎన్నికల షెడ్యూల్ విడుదల

*** జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: పట్టణ ఆర్యవైశ్య సంఘ ఎన్నికల సన్నాహక జనరల్ బాడీ సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మంచాల రంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ ఎన్నికలను పారదర్శకంగా, ఐక్యంగా నిర్వహించేందుకు 20 మంది సభ్యులతో నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసి ఎన్నికల ప్రక్రియను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. సంఘ అభివృద్ధి కోసం ప్రతి సభ్యుడు బాధ్యతగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘ బలోపేతం, సభ్యుల ఐక్యత, సేవా కార్యక్రమాల విస్తరణపై సమావేశంలో చర్చించారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని నాయకులు నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనర్సయ్య, కోశాధికారి చల్లా లక్ష్మికాంత్, జిల్లా ఆర్యవైశ్య పొలిటికల్ చైర్మన్ బండారు రాజా, జిల్లా, పట్టణ నాయకులు కర్నాటి కిషన్, తోట శ్యామ్, బొమ్మిడి, లక్ష్మీనారాయణ, వెంపటి పురుషోత్తం, బిక్కుమళ్ళ ఉపేందర్, స్వామి బుచ్చయ్య, శింగిరికొండ రవీందర్, రాచర్ల కమలాకర్ , కలకోట లక్ష్మయ్య, రాచకొండ శ్రీనివాస్, మీలా వంశీ, గుండా రమేష్, కుక్కడపు శ్రీనివాస్, బిక్కుమళ్ళ కృష్ణ, బెలి దే శ్రీనివాస్, బచ్చు పురుషోత్తం, మిట్టపల్లి రమేష్, చల్లా లక్ష్మిప్రసాద్, కొండ్లె కృష్ణయ్య గుప్త, కొండా శ్రీనివాసరావు, పెనుగొండ మల్లికార్జున్, వుప్పలంచు కృష్ణ, చందా రాజశేఖర్, గుండా వెంకన్న, గోరెంట్ల సంపత్, చల్లా లక్ష్మయ్య, మనసాని నాగేశ్వర్ రావు, మహంకాళి సోమయ్య, యమా సంతోష్ ,కక్కిరేణి చంద్రమోహన్, నరేంద్రుని హరిష్, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ పెద్దమ్మ గుడి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో భూదేవి హిల్స్ లో శ్రీ శ్రీ పెద్దమ్మ గుడి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూదేవి హిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయము మొదటి వార్షికోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నందుకు కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అమ్మవారి కృప కటాక్షాలతో జగద్గిరిగుట్ట డివిజన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో. పెద్దమ్మ గుడి వ్యవస్థాపకులు బాలకృష్ణ , నాయకులు. వేణు యాదవ్, విఠల్ ముదిరాజ్, మధు, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణ, తిరుపతిరావు, దినేష్‌సింగ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత మైనర్ బాలికకు న్యాయం చేయాలి

*** పేట్ బషీరాబాద్ పీఎస్ ఎదుట బిఆర్ఎస్ మహిళా నాయకురాళ్ళ ధర్నా**




జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలపై కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ మహిళా నాయకురాల్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరథ్ పై నమోదైన పోక్సో కేసు నేపథ్యంలో బాధిత మైనర్ బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఎదుట మహిళలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేటీ బచావో అంటూ మహిళల భద్రతపై పెద్ద ఎత్తున మాటలు చెప్పే బీజేపీ నాయకత్వం, ఇప్పుడు ఈ ఘటనపై స్పష్టమైన సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. పోక్సో వంటి అత్యంత తీవ్రమైన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా, నిష్పక్షపాత దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర సహాయ మంత్రిగా కొనసాగుతున్న బండి సంజయ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేసి, దర్యాప్తుకు సహకరించాలని మహిళా నాయకురాల్లు కోరారు. అధికార హోదాను ఉపయోగించి కేసును ప్రభావితం చేసే ప్రయత్నాలు జరగకూడదని హెచ్చరించారు. కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన మైనర్ బాధితురాలికి ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించాలని, కుటుంబానికి న్యాయం జరిగేలా అన్ని విధాలుగా అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు. మహిళల భద్రత, చిన్నారుల రక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ మహిళా నాయకురాల్లు స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాల్లు పావని, స్రవంతి, సునీత, శైలజ, మంజుల, అరుణారెడ్డి, ఇంద్రారెడ్డి, పద్మ, ఫర్జానా, హేమలత, లావణ్య, పార్వతి, కరీమా, కవిత, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ పని బంద్" నిరవధిక ధర్నా కార్యక్రమానికి మద్దతుగా నిలవాలి

*** బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : ఈనెల 16వ తేదీ నుంచి నిర్వహించ తలపెట్టిన "సెంట్రింగ్ పని బంద్" నిరవధిక ధర్నా కార్యక్రమానికి మద్దతుగా నిలవాలని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. ఆదివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సెంట్రింగ్ పని బంద్" నిరవధిక ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే కి జై దుర్గా భవాని సెంట్రింగ్ కార్ ట్రాక్టర్స్ అసోసియేషన్ చింతల్, కుత్బుల్లాపూర్ జోన్, జై దుర్గ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్, దుండిగల్ జోన్, షాపూర్ నగర్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్, షాపూర్ నగర్ జోన్ ల ఆధ్వర్యంలో సెంట్రింగ్ కార్మికుల సమస్యలను విన్నవించారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ సెంట్రింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని, సెంట్రింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 16 నుంచి తలపెట్టిన "సెంట్రింగ్ బంద్" నిరవధిక ధర్నాకు మా మద్దతు ఉంటుందన్నారు. భవన నిర్మాణ ప్రాంతాలలో తరచూ సెంట్రింగ్ మెటీరియల్ దొంగతనానికి గురవుతుంది, అట్టి మెటీరియల్ను దొంగిలించిన వారిపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. సెంట్రింగ్ మెటీరియల్ ను దొంగతనంగా కొనుగోలు చేసే స్క్రాప్ దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రైల్వే మెటీరియల్ మాదిరిగానే సెంట్రింగ్ మెటీరియల్ కు ప్రత్యేక గుర్తింపునిస్తూ దొంగతనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణ సమయంలో ప్రమాదవశాత్తు కార్మికులు పడి మరణించినప్పుడు వెంటనే సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ పై ఎఫైర్ నమోదు చేయకుండా ఘటనపై పూర్తి దర్యాప్తు జరిపిన తర్వాతే చర్యలు తీసుకోవాలన్నారు. సెంట్రింగ్ పద్ధతిలో ఉన్న వారికి ప్రతి అమావాస్యకు చట్టబద్ధంగా సెలవుదినంగా ప్రకటించి కార్మిక , పోలీస్ శాఖల సహకారం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎండి. చాంద్ పాషా, జై దుర్గ భవాని సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కుంట వేణుగోపాల్, షాపూర్ నగర్ జోన్ అధ్యక్షులు మక్బుల్, దుండిగల్ జోన్ అధ్యక్షులు సదానందం, ఉపాధ్యక్షులు సిహెచ్. సత్తిబాబు, కుంటి వీరేష్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, కోశాధికారి ఎం.వీరేష్, శివశంకర్, శ్రీనివాస్, వివిధ వివిధ సంఘాల కార్యవర్గ సభ్యులు బి యాదగిరి, పి వీరేష్, వి రాకేష్, ఈశ్వర్, కృష్ణ, మహంకాళి రావు, సత్యనారాయణ, ముని, సంజీవులు వెంకటేశ్వరరావు, ఇంద్ర సేనా రెడ్డి, నరసింహా రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి నిరు పేద ప్రజలకు వరం

*** బీఆర్ఎస్ నాయకులు**





జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : సీఎం సహాయ నిధి నిరు పేద ప్రజలకు వరమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ నేత, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన రూ.33,17,500 విలువ గల 103 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయా డివిజన్లకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆదివారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. గాజులరామారం డివిజన్ లో ఎనిమిది మందికి రూ.2,95,500 లు, జగద్గిరిగుట్ట డివిజన్ లో 10 మంది లబ్ధిదారులకు రూ.3,37,500 లు, రంగారెడ్డినగర్ డివిజన్ లో 11 మంది కి రూ.3,76,500 లు, చింతల్ డివిజన్ లో తొమ్మిది మంది కి రూ.2,81,000 లు, సూరారం డివిజన్ లో 14 మంది కి రూ. 4,68,500 లు, సుభాష్ నగర్ డివిజన్ లో ఆరుగురికి రూ.1,76,000 లు, కుత్బుల్లాపూర్ డివిజన్ లో 12 మందికి రూ.2,43,000 లు, జీడిమెట్ల డివిజన్ లో ఏడుగురికి రూ.2,02,500లు, నిజాంపేట, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు చెందిన 17 మంది లబ్ధిదారులు సుమారు 6,17,000 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, మంత్రి సత్యనారాయణ , సురేష్ రెడ్డి, ఆగం రాజు , మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, మాజీ మేయర్ ధనరాజ్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, నవాబ్, మాజీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, దేవరకొండ శ్రీనివాస్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు సాజిద్, మాజీ ప్రధాన కార్యదర్శి సుధాకర్, సత్తి రెడ్డి , సిద్దిక్, సీనియర్ నాయకులు కార్తీక్ గౌడ్, మక్సూద్ అలీ, బసవరాజు, ఆకుల ప్రభాకర్ గుప్తా, కేపి. వెంకటేష్, కర్నెకంటి మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను, ప్రభుదాస్ , గుబ్బల లక్ష్మీనారాయణ, కోల శ్రీకాంత్ ముదిరాజ్, కిషోర్ చారి, రాకేష్ జాలిగం, మధుకర్ రెడ్డి, కిషన్ రావు, కుంట సిద్దిరాములు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ జక్కుల క్రిష్ణ యాదవ్, అలుగారి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్, సీనియర్ నాయకులు బండారి మహేష్, వీరేష్, సద్దాం నాయకులు, లబ్ధిదారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ ఆత్మీయ సమ్మేళనాలు మనలో నూతన ఉత్తేజాన్ని నింపుతాయి

*** బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : కుటుంబ ఆత్మీయ సమ్మేళనాలు మనలో నూతన ఉత్తేజాన్ని నింపుతాయని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. ఆదివారం సిఎంసీ కొంపల్లి సర్కిల్ పరిధి శ్రీ ఆదిత్య ఉత్సవ్ బ్యాంక్విట్ హాల్ నందు బండారి వెల్ఫేర్ అసోసియేషన్ అద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ ఆత్మీయ సమ్మేళనాలు మనలో నూతన ఉత్తేజాన్ని నింపడంతో పాటు మన మూలాలను తెలియజేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బండారి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దశరథ్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ ప్రకాష్, ట్రెజరర్ మల్లేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వారాల వినోద్ కుమార్, రాజకుమార్ ముదిరాజ్, మైసా గౌడ్, వేణు ముదిరాజ్, కిషోర్ ముదిరాజ్, అనిల్, బండారి ఫ్యామిలీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాలను విజయ వంతం చేయాలి

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

*** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రత్యేక చర్యలు.**



జనగామ, (ప్రజాస్ఫూర్తి): 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం నుంచి 17 వ తేదీ వరకు నిర్వ హించనున్న విద్యా వారోత్సవాల ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారి సందీప్ కుమార్ ఝా అధికారుల ను ఆదేశించారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో విద్యా వారో త్సవాల సన్నాహక ఏర్పాట్ల పై నిర్వహించిన సమీక్ష సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో విద్యాశాఖ భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శ కాల ప్రకారం వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. విద్యా వారోత్సవా ల్లో భాగంగా జిల్లాలోని 31 పాఠశాలల్లో నిర్మించనున్న కొత్త మరుగుదొడ్లకు శంకుస్థాపనలు నిర్వహించాలని ఆదేశించారు. 13 పీఎం శ్రీ పాఠశాలల్లో 15 రోజు ల పాటు ఆర్ట్స్, కల్చరల్, డాన్స్, మ్యూజిక్ తదితర రంగాల్లో విద్యార్థులకు సమ్మర్ కోచింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 13న ప్రతి నియోజక వర్గ స్థాయిలో సర్పంచ్ లకు ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించి, ప్రభుత్వ విద్యాశాఖ చేపడుతున్న కార్యక్రమాలను వివరించాల ని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగే లా గ్రామస్థాయి ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 16 న జిల్లా స్థాయిలో నిర్వహించే ఆర్ట్స్, కల్చరల్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఎస్సెస్సీ ఫలితాల్లో ఫెయిల్ అయి న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థుల కోసం జెడ్పీహెచ్ఎస్ ధర్మకంచ, కామారెడ్డిగూడెం, దేవరుప్పుల పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతుల్లో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు పూర్తయ్యే వరకు అన్ని సబ్జెక్టులపై సులభ పద్ధతుల్లో బోధన కొనసాగించా లని సూచించారు. జూన్ 2న నిర్వహించే బడిబాట కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో సర్పంచ్ ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థుల నమోదు గణనీయంగా పెరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని ఏ పాఠశాల లోనైనా మౌలిక వసతుల సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. 17న నిర్వహించే విద్యా వారోత్సవాల ముగింపు సమావేశంలో ఎస్సెస్సీ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి న టాప్3 విద్యార్థులు, ఇంటర్ మీడియట్ లో టాప్3 మార్కులు సాధించిన విద్యార్థులు, జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులను రూ.10 వేల నగదు పురస్కారంతో సన్మానించనున్నట్లు తెలిపారు. వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం అమలు చేయాలని, జిల్లా కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. క్షేత్ర స్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత శాఖల ద్వారా తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తా మని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్ షా లోమ్, ఏసీపీ ఘనపూర్ భీమా శర్మ, ఏబీవీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, డీఐఈఓ జితేంద్ర కుమార్, విద్యాశాఖ కార్యాలయ ఇన్‌చార్జి ఏ.డి శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి మాతృ దినోత్సవ శుభాకాంక్షలు



కూకట్ పల్లి, ప్రజాస్ఫూర్తి : టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి పలువురు కాంగ్రెస్ నాయకులు మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మాజీ ఎఎంసీ చైర్మన్ రాఘవరావు, ఎఎంసీ చైర్మన్ మంజుల భాస్కర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యండి. మదార్, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ యాకాంతరావు, ముఖ్య నాయకులు విజయపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాక సోమయ్య, చిలివేరు కృష్ణమూర్తి , ఎఎంసీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి ,మాజీ సర్పంచ్ పసులది వెంకటేష్, గొట్టిమొక్కల సుధాకర్ రెడ్డి తదితరులున్నారు.

## నేడు జగద్గిరిగుట్ట లో సర్ కార్యక్రమంపై అవగాహన సదస్సు

జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని చివరి బస్టాప్ లో గల ఆర్యవైశ్య సంఘం భవనంలో సోమవారం ఉదయం 8 గంటలకు సర్ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జగద్గిరిగుట్ట డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ, జిల్లా, రాష్ట్ర యువజన అధ్యక్షులు శంభీపూర్ రాజు, బి.ఆర్.ఎస్. ఎల్.పి. విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ లు హాజరుకానున్నట్లు తెలిపారు. ఇది ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ ధృవీకరణ, ఎన్నికల జాబితా నవీకరణకు సంబంధించిన ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో బస్తీల అధ్యక్షులు కార్యదర్శులు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, యువజన విభాగం నాయకులు సభ్యులు, పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి స్థానిక కొండపల్లి గోపాల్ రావు నగర్ కాలనీ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అక్షర హాస్పిటల్ వారి సహకారంతో చిన్నపిల్లలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన సందర్భంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్షర హాస్పిటల్ చిన్నపిల్లలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పేదలకు వరంగా ఉందని అన్నారు.వైద్య పరీక్షలు చేయడమే కాకుండా ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. అక్షర హాస్పిటల్ కి వెళ్లినటువంటి ప్రతి పేషెంట్ కు ఓపి ఫీజులు లేకుండా వైద్యం అందించడం డాక్టర్ కొప్పుల ప్రదీప్ రెడ్డి చిన్నపిల్లల వైద్య నిపుణులు అభినందనలు తెలిపారు. ఈ ఉచిత చిన్న పిల్లల వైద్య శిబిరంలో పాల్గొని సద్వినియోగం చేసుకున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి ఉచిత వైద్య క్యాంపులు మంచి మనసుతో ఇంకా ఎక్కువ నిర్వహించాలని, పేదవారి పిల్లలకు సహాయ సహకారాలు అందించాలని డాక్టర్ ప్రదీప్ రెడ్డికి సూచించారు.చిన్న పిల్లల ఉచిత వైద్య శిబిరం క్యాంపులో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మామిండ్ల సాంబలక్ష్మి,జిల్లా కౌన్సిల్ సభ్యులు వెలుగు శ్రావణ్,కాలనీ శాఖ సహాయ కార్యదర్శి ఎండి.మహమూద్, ఆకుల రంజిత్, ఎర్రోజు పద్మ, అక్షర హాస్పిటల్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**: జిల్లా కలెక్టర్ అంకిత్..**




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## వీహెచ్ దీక్ష విరమణ



విద్యానగర్: జనగణనలో కులగణన వెంటనే చేపట్టాలని, ఓబీసీ కాలం చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ సలహాదారు వి.హనుమంతరావు చేపట్టిన నిరాహార దీక్ష విరమించారు. ఆదివారం రాత్రి శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్సీ కోదండరాం బాగ్ అంబర్‌పేట డివిజన్ డీడీ కాలనీలోని వీహెచ్ ఇంటికి చేరుకొని ఆయనకు నిమ్మరసం తాగించారు. ప్రధాని మోదీ కంటే వీహెచ్ చాలా సీనియర్ పార్లమెంటేరియన్ అని, ఆయన దీక్ష చేస్తుంటే మోదీ స్పందించకపోవడం బీసీ వ్యతిరేక విధానాలకు నిదర్శనమని మధుసూదనాచారి విమర్శించారు. ఆదివారం మోదీ ప్రసంగంలో 60% జనాభా ఉన్న బీసీల గురించి ప్రస్తావించకుండా.. కేవలం బంగారం గురించి మాట్లాడి అగ్రకులాలకు దాసోహమయ్యారని కోదండరాం ఎద్దేవా చేశారు. వారి వెంట ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్, వడ్డేర సంక్షేమ సంఘం కార్పొరేషన్ ఛైర్మన్ రేణుక, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## పంట వ్యర్థాలను కాల్చుతూ.. రైతు సజీవ దహనం

శాయంపేట: తన భూమిలోని మొక్కజొన్న వ్యర్థాలను కాల్చుతూ ప్రమాదవశాత్తు రైతు మంటల్లో పడి సజీవ దహనమైన ఘటన హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు గోలి జయపాల్‌రెడ్డి (74) తన వ్యవసాయ భూమిలో మొక్కజొన్న పంట సాగు చేశారు. కంకులను తొలగించిన అనంతరం ఆదివారం వ్యర్థాలను కాల్చుతుండగా ఒక్కసారిగా మంటలు పెద్దఎత్తున వ్యాపించాయి. ఈ క్రమంలో అక్కడి నుంచి పరుగు పెడుతుండగా కింద పడటంతో మంటలు రైతుకు అంటుకున్నాయి. తీవ్రగాయాలైన జయపాల్‌రెడ్డిని స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు.

# ధాన్యం అన్‌లోడింగ్ లో జాప్యం.. మిల్లర్ల పై కలెక్టర్ సుమోటో చర్యలు

- **అదనపు బరువు డిమాండ్లకు చెక్..**
- **24 గంటల్లో వరి అన్ లోడింగ్ పూర్తి చేయాలని ఆదేశం.**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ 202526లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సందర్భంగా రైతులు, రవాణాదారులు ఎదుర్కొంటున్న సమస్యల పై జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ సందీప్ కుమార్ ఝా సుమోటోగా స్పందించి జిల్లాలోని సిఎంఆర్ కేటాయింపు పొందిన రైస్ మిల్లర్ల కు ప్రాథమిక, షరతులతో కూడిన ఉత్తర్వులు ఆదివారం జారీ చేశారు. బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల లోని శ్రీ మిత్ర ఆగ్రో ఇండస్ట్రీస్, మండల పరిధిలో చిటకోడూరు గ్రామం లోని సోమేశ్వర ఇండస్ట్రీస్ మిల్లుల పై ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా లో మొత్తం 234 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, 2.97 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యానికి గాను ఇప్పటివరకు 53,629 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.రైతులకు సుమారు రూ.42 కోట్ల చెల్లింపులు చేసి నట్లు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై 20 రోజులు గడిచినా, కొన్ని రైస్ మిల్లుల వద్ద వరి అన్‌లోడింగ్ ప్రక్రియ మంద గించడం వల్ల కొనుగోలు కేంద్రాల్లో వరి నిల్వలు పెరిగిపోయాయని తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోవడంతో రైతులు నష్ట పోయే పరిస్థితులు ఏర్పడుతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రైస్ మిల్లర్లు ప్రభుత్వం నిర్దేశించిన 41 కిలోల బస్తాకు బదులుగా 42 కిలోల బరువు డిమాండ్ చేయడం, అదనపు తరుగు విధించడం, క్వాలిటీ కంట్రోల్ అధికారులు లేరనే కారణాలతో లారీలను ఒకటి నుంచి రెండు రోజుల పాటు నిలిపివేయడం, మిల్లర్ అక్‌నాలెడ్జ్‌మెంట్ (MAA) జారీ చేయకుండా రైతుల చెల్లింపు లను ఆలస్యం చేయడం, హమాలీలను ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించడం వంటి అంశాలు గుర్తించినట్లు తెలిపారు. దీంతో సిఎంఆర్ కింద కేటాయించిన లారీలు రైస్ మిల్లుల వద్దనే నిలిచిపోవడం, కొనుగోలు కేంద్రాలకు తిరిగి లారీలు అందుబాటులో లేక పోవడం వల్ల కేంద్రాల్లో వరి పేరుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ చర్యలు భారతీ య నాగరిక సురక్షా సంహిత (బి. ఎన్.ఎస్.ఎస్) 2023 సెక్షన్ 152, ఎసెన్షియల్ కమోడిటీస్ చట్టం 1955, సిఎంఆర్ ఒప్పంద నిబంధనల ఉల్లంఘన కింద పరిగణించబడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని సిఎంఆర్ కేటా యింపు పొందిన రైస్ మిల్లర్లు 24 గంటలలోపు ప్రస్తుతం మిల్లుల వద్ద నిల్వ ఉన్న వరి లారీల అన్‌లోడింగ్ పూర్తి చేసి, తూకం, నాణ్యత పరీక్షలు నిర్వహించి అదే రోజు మిల్లర్ అక్‌నాలెడ్జ్ మెంట్ జారీ చేసి ఓపిఎంఎస్ /టి ఎస్సిఎస్సి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రభు త్వం నిర్దేశించిన 41 కిలోల ప్రమాణ బరువుకు మించి ఎటువంటి అదనపు బరువు లేదా తరుగు విధించరాదని స్పష్టం చేశారు. ఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు అనుగుణమైన ధాన్యాని స్వీకరించాలని, హమాలీలను మిల్లర్ స్వంత ఖర్చుతో ఏర్పాటు చేసి అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. లారీ మిల్లుకు చేరినప్పటి నుంచి విడుదల చేసే వరకు గరిష్టంగా 12 గంటలలోపు మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు సాయంత్రం 6 గంటల లోపు సంబంధిత పురోగతి నివేదికను జిల్లా పౌర సరఫరాల అధికారికి సమర్పించాలని తెలిపారు.ఆదేశాలను పాటించని రైస్ మిల్లర్లపై సిఎంఆర్ కేటాయిం పుల రద్దు, బ్లాక్‌లిస్టింగ్, సెక్యూరిటీ డిపాజిట్ స్వాధీనం, క్రిమినల్ కేసులు నమోదు, అవసరమైతే రైస్ మిల్లుల స్వాధీనం వంటి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని రైస్ మిల్లు లకు ఉత్తర్వుల ప్రతులు అంద జేసి, ప్రతి రైస్ మిల్ గేటు వద్ద ప్రదర్శించేలా చూడాలని జిల్లా పౌర సరఫరాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత అధికారులతో సంయుక్త తనిఖీ లు నిర్వహించి 48 గంటల్లో నివేదిక సమర్పించాలని సూచించారు. జిల్లా ఎస్పీ అవసర మైన పోలీసు సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు.

## శాంతి భద్రతలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



మహబూబాబాద్, ప్రజా స్ఫూర్తి : రాష్ట్రంలో శాంతి భద్రతలను గాలికి వదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందని మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు కవిత మాలోత్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ లు అన్నారు. ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారితో పాటు మాజీ జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు తో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కవిత మాలోత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం క్రైమ్ రేట్ లో ముందు వరుసలో నిలబెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు.రైసింగ్ తెలంగాణ నినాదాలు చేస్తూ ,తెలంగాణ కీర్తిని బొంద పెట్టె కార్యక్రమంలో రేవంత్ ప్రభుత్వం నిమగ్నమయ్యారు అని అన్నారు.భారత దేశ చరిత్రలో హోమ్ మంత్రి లేని రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం మాత్రమే అని గుర్తు చేసారు.ముఖ్యమంత్రే హోమ్ శాఖను నిర్వహిస్తూ శాంతి భద్రతలను తుంగలో తొక్కుతూ ఎన్నడు లేని విధంగా హత్యలు ,అత్యాచారాలు ,దోపిడీలు విపరీతంగా పెరిగి పోయి తెలంగాణ ని మరో బీహార్ లాగా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంనీదే, కరీంనగర్ లోనీ బంగారు దుకాణంలో జరిగిన సంఘటన, హైదరాబాద్ నడి బొడ్డులో రిటైర్డ్ సీనియర్ ఐపిఎస్ ఆఫీసర్ సతీమణి హత్య ఉదంతం ,ఈ రెండు సంఘటనలు చూస్తే అర్థం అవుతుంది మనం ఎలాంటి వాతావరణం లో బ్రతుకుతున్నామని. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు ఒక మైనర్ బాలికను మత్తు మందు ఇచ్చి అత్యాచారం చేస్తే కేసు రిజిస్ట్రార్ చేయడానికి 3 నెలలుగా పోలీసు స్టేషన్ చుట్టూ బాధితులు తిరిగిన ఫలితం శూన్యం.బాధితులు చేస్తున్న పోరాటానికి భయపడి చివరకు నిన్న పోక్సో కేసు నమోదు చేశారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ ని వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసారు. బాధితురాలుకి న్యాయం జరిగేలా చూడాలని ,బండి సంజయ్ కుమారుడు భగీరథ్ ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.బాధితురాలుకి న్యాయం జరిగేవరకు వారి పక్షాన పోరాడతామని స్పష్టం చేశారు.

# ప్రజాజీవితంలో చాలాకాలం ఉండాలి

- **మీ ఆరోగ్యం జాగ్రత్త**
- **ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇంటికెళ్లి పలకరించిన ప్రధాని**



అమరావతి: 'సుదీర్ఘకాలం మీరు ప్రజాజీవనంలో ఉండాలి. మీపై ఎంతో బాధ్యత ఉంది. రాజకీయాల్లో, ప్రజాజీవనంలో ఉండే మనం ఆరోగ్యాన్ని శ్రద్ధగా కాపాడుకోవాలి' అని ప్రధాని నరేంద్ర మోదీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో అన్నారు. ప్రధాని హైదరాబాద్ పర్యటన సందర్భంగా ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నివాసానికి వచ్చారు. పవన్, ఆయన సతీమణి అనా కొణిదెల ప్రధానికి సాదర స్వాగతం పలికారు. పవన్ ఆయన చేయిపట్టుకుని ఇంట్లోకి తోడ్కొని వెళ్లారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న పవన్‌ను అందుకు కారణాలేమిటని ప్రధాని ఆరా తీశారు. 'కొన్నేళ్లుగా చేసిన పర్యటనల్లో రేగిన దుమ్ము, ధూళి సైనస్‌లోకి చేరాయి. అవి ఒక గట్టి బాల్ మాదిరిగా మారిపోయి ఇబ్బంది కలిగించాయి. ఇన్‌ఫెక్షన్ అయింది. కంటిపైనా ప్రభావం చూపింది. దీంతో ఫంక్షనల్ ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ చేశారు' అని పవన్ వివరించారు. ఇంకా ఏమైనా ఆరోగ్య సమస్యలున్నాయా అని మోదీ అడిగారు. 'గతంలో సినిమా షూటింగ్‌ల సమయంలో భుజాల దగ్గర కండరాలకు తగిలిన గాయాలు ఇప్పుడు ఇబ్బంది పెడుతున్నాయి. రొటేటర్ కఫ్ ఇంజురీ అని వైద్యులు చెప్పారు. వాటికీ శస్త్రచికిత్సలు అవసరం. స్పైనల్ కార్డుకు సంబంధించి సమస్య ఉంది' అని పవన్ చెప్పారు. 'మీరు ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయొద్దు. సమాజానికి మీరు చేయాల్సింది ఎంతో ఉంది' అంటూ మోదీ ఆయనకు పలు ఆరోగ్య సూచనలు చేశారు.

*** మార్క్.. నీ గురించి ఎంతో కంగారుపడ్డాం**

పవన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ప్రధానికి తాను తయారు చేసిన స్వాగత కార్డు, ధన్యవాదాల కార్డు అందించారు. మోదీ ఆ బాబును దగ్గరకు తీసుకున్నారు. 'నీ కోసం అప్పుడు ఎంత కంగారుపడ్డామో తెలుసా' అంటూ గతంలో సింగపూర్‌లో వేసవి శిక్షణ శిబిరంలో అగ్నిప్రమాదంలో అతను చిక్కుకున్న క్షణాలను గుర్తు చేసుకున్నారు. తర్వాత పవన్ సతీమణి అనా కొణిదెలతో ప్రధాని మాట్లాడారు. వీరి మధ్య కొన్ని రష్యన్ పదాలు కూడా దొర్లాయి. ప్రధానిగా తాను ప్రమాణస్వీకారం చేసినప్పుడు పవన్‌తో పాటు అనా వచ్చిన సందర్భాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.



*** అకీరా.. ఏం చేస్తున్నావ్?**

తర్వాత పవన్ కుమారుడు అకీరానందన్‌తో ప్రధాని మాట్లాడారు. ఏం చేస్తున్నావని అడగ్గా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటున్నట్లు అకీరా చెప్పారు. మీ నాన్నలా నువ్వు కూడా అదే వైపు ఎందుకు, వేరే ప్రయత్నించాల్సింది కదా అని మోదీ వ్యాఖ్యానించారు. స్పోర్ట్స్, షూటింగ్ అంశాల్లోనూ శిక్షణ తీసుకుంటున్నానని అకీరా చెప్పారు. ప్రఖ్యాత హిందీ కవి రాంధారి సింగ్ దినకర్ కవిత్వాన్ని అకీరా ప్రధానికి వినిపించి ఆ అర్థం కూడా హిందీలోనే విశ్లేషించి చెప్పారు. ఆ హిందీ కఠినమైనదని, అది చెప్పడంతో పాటు దాని అర్థం కూడా అంతే చక్కని హిందీలో వివరించినందుకు ప్రధాని సంతోషం వ్యక్తం చేశారు. పవన్ కుమార్తె ఆద్యతోనూ మాట్లాడారు. ఆద్య అమ్మమ్మకు గుజరాతీ మూలాలున్నాయి. వీరి మధ్య అందుకు సంబంధించి కొద్దిసేపు చర్చ జరిగింది. పవన్ మరో కూతురు పొలినా అంజనాతో ప్రధాని ఇంగ్లిష్‌లో మాట్లాడారు. హిందీ తెలియదా అని ప్రశ్నించారు. 'మళ్లీ మనం కలిసేనాటికి పొలినా, అనా కొణిదెల కూడా హిందీలో మాట్లాడాలి' అని అన్నారు.


## అమ్మ పేరుతో మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ శ్రీ సీతారామ హనుమాన్ శివాలయంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. అదే సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రిగా ఆదివారం బాధ్యతలు చేపట్టిన హీరో టూ సీఎం విజయ్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మంచి పాలన అందించాలని ఆమె మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. టీవీలు, సోషల్ మీడియాలో విజయ్ సినిమాలు చూసి ఆ చిన్నారి ఆయనకు వీరాభిమానిగా మారిందని తెలిపారు. అదేవిధంగా ఈరోజు పుట్టినరోజులు, పెళ్లిరోజులు జరుపుకుంటున్న వారు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని నైనిక రజువా పిలుపునిచ్చారు. వేసవికాలం నేపథ్యంలో నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని పోయాలని, అలాగే మూగజీవాల కోసం నీటి పాత్రలు, దానాలు ఏర్పాటు చేయాలని ఆమె కోరారు.

## ఏడాది పాటు బంగారం కొనుగోళ్లను నిలిపేద్దాం

**: ప్రధాని మోదీ పిలుపు**





హైదరాబాద్: కొవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసులో సమస్యలు వచ్చాయని ప్రధాని నరేంద్ర మోదీ (PM Modi) అన్నారు. యుద్ధాలతో పొరుగుదేశాల్లో చమురు ధరలు పెరిగాయని, కానీ, ఆ ధరల భారాన్ని దేశ ప్రజలపై పడకుండా చూశామని చెప్పారు. అంతర్జాతీయ పరిస్థితులతో బంగారం (Gold) ధరలు పెరుగుతున్నాయని.. ఏడాది పాటు కొనుగోళ్లను నిలిపివేద్దామని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన భాజపా బహిరంగ సభలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "దేశంలో ఏర్పడిన పెట్రోల్, డీజిల్ సమస్యలను వివిధ దేశాలతో మాట్లాడి అధిగమిస్తాం. దీర్ఘకాలంలో చమురు వినియోగాన్ని మనం తగ్గించుకోవాలి. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. రైల్వే రంగంలో డీజిల్ వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తున్నాం. సమీప భవిష్యత్తులో పెట్రోల్, డీజిల్ అవసరం మనకు భారీగా తగ్గుతుంది. వర్క్‌ఫ్రమ్ హోమ్, వర్చువల్ మీటింగులు మళ్లీ పెరగాలి. వ్యక్తిగత వాహనాలు తగ్గించి.. ప్రజా రవాణా వినియోగం పెంచాలి. చమురు వాడకం తగ్గితే.. విదేశీ మారక ద్రవ్యం మిగులుతుంది. పండుగలు, శుభకార్యాలకు బంగారం కొనుగోళ్లను తగ్గించుకోవాలి. ఏడాది పాటు బంగారం కొనుగోళ్లు నిలిపేద్దాం. బంగారం దిగుమతులు తగ్గితే.. విదేశీ మారక ద్రవ్యం పెరుగుతుంది. విదేశీ పర్యటనలు, డెస్టినేషన్ మ్యారేజ్‌లు తగ్గించుకోవాలి. వంటనూనెను కూడా మనం దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. దీనిలో స్వయం సమృద్ధి సాధించాలి. చాలా దేశాల్లో యూరియా బస్తా ధర రూ.3 వేలు ఉంది. భారత్‌లో రూ.300లోపే ఉంది. ఎరువుల వినియోగం తగ్గిద్దాం.. భూసారం పెంచుదాం. అన్నింటికీ దిగుమతులపైనే ఆధారపడితే దేశాభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది? నిత్యావసరాల్లో స్వదేశీ వస్తువులే ఎక్కువగా ఉండాలి. అవే వినియోగిస్తామని అందరూ ప్రతిజ్ఞ చేయాలి. స్వదేశీ కేవలం భాజపా నినాదం కాదు.. ఇది దేశ విధానం" అని మోదీ అన్నారు.

# విజయ్ అనే నేను

- తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం..




**తమిళనాడు ముఖ్యమంత్రిగా సినీ నటుడు చంద్రశేఖర్ జోసెఫ్ విజయ్ ప్రమాణస్వీకారం చేశారు. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో విజయ్‌తో గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ సీఎంగా విజయ్‌తో ప్రమాణం చేయించారు. ఆయనతోపాటు తొమ్మిది మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.**

విజయ్ ప్రమాణస్వీకారోత్సవానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, విజయ్ తల్లి దండ్రులు, రాయకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సినీనటి త్రిష ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్టేడియం నలుదిక్కులా అభిమానులకు చేయి ఊపుతూ అభివాదం చేశారు. పెద్ద సంఖ్యలో అభి మానులు తరలిరావడంతో స్టేడియం వద్ద కోలాహలం నెలకొన్నది.

కాగా, నాలుగు రోజుల ఉత్కంఠ తర్వాత టీవీకేకు మద్దతు ప్రకటిస్తూ గవర్నర్‌కు వీసీకే లేఖ అందించింది. కాసేపటికే ఐఎంయూ ఎల్ కూడా విజయ్‌కు మద్దతు ప్రకటించిం ది. దీంతో కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐఎంయూఎల్ మద్దతుతో టీవీకే బలం 120కి చేరింది. శనివారం సాయంత్రం గవర్నర్‌ను కలిసిన విజయ్ మద్దతు లేఖలు సమర్పించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటు కు అనుమతి ఇచ్చిన గవర్నర్, తమిళనా డు సీఎంగా విజయ్‌ను నియమిస్తూ లేఖ ఇచ్చారు. ఈ నేపథ్యంలో తమిళనాడులో 69 ఏండ్ల తర్వాత డీఎంకే, అన్నాడీఎంకే ఏతర ప్రభుత్వం కొలువుదీరింది.

**9 మంది మంత్రులు వీరే..**

ఇక విజయ్‌తో పాటు మరో తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో ఏడుగురు టీవీకే, ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ జాబితాలో ఒక మహిళ కూడా ఉన్నారు. ఎన్. ఆనంద్, ఆదవ అర్జున, కేవి. సెంగోటియన్, ఎస్. కీర్తన, కేజీ. అరుణ్ రాజ్, పీ. వెంకటరమణన్, సీఆర్. నిర్మల్ కుమార్, రాజ్‌మోహన్, టీకే. ప్రభు మంత్రులుగా ప్రమాణం చేశారు. దీంతో మంత్రివర్గంలో అతిపిన్న వయస్కురాలి గా కీర్తన రికార్డుల్లో నిలిచారు.



## డీఎంకే పాలనపై శ్వేతపత్రం విడుదల చేస్తాం..

తమిళనాడు ముఖ్యమంత్రిగా సినీన టుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత జోసెఫ్ విజయ్ ఆదివారం అభిమానుల కరతాళధ్వనుల మధ్య ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం విజయ్ పలు కీలక హామీలపై సంతకాలు చేశారు. గృహ వినియోగ దారులకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఫైల్పై తొలి సంతకం చేశారు. మహిళల భద్రత కోసం ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియం త్రణ కోసం ప్రతి జిల్లాలో యాంటీ డ్రగ్ యూనిట్ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం అనంతరం ప్రజలను ఉద్దేశించి మా ట్లాడిన విజయ్ 2021 నుంచి 2026 మధ్యకాలానికి సంబంధించిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేస్తామని ప్రకటించారు. పారద ర్శక పరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఏఐఏడీఎంకేపై పరో-క్షంగా విమర్శలు గుప్పించిన విజయ్.. తాము తెరవెనుక రాజకీయాలు చే యబోమని, పూర్తిగా పారదర్శకంగా పాలన సాగిస్తామని పేర్కొన్నారు.



## ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు..

- సాలిన్ కౌంటర్..!

తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే పార్టీ అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ అభినం దనలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై టీవీకే చీఫ్ విజయ్ చేసిన వ్యాఖ్యలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ బాధ్యతలు చేపట్టిన వెంటనే విజయ్ తీసుకున్న కొన్ని నిర్ణయాల ను స్వాగతిస్తున్నట్లు స్టాలిన్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఎన్ని కల హామీల అమలుకు నిధులు లేవని, ఖజానా ఖాళీగా ఉందని చెప్పడం సరైంది కాదన్నారు. ప్రజలకు ఇవ్వా లనే సంకల్పం, పాలన సామర్థ్యం ము ఖ్యమని వ్యాఖ్యానించారు. గత ఐదేళ్ల పాలనలో కరోనా, వరదలు వంటి అనేక సంక్షోభాలను ఎదుర్కొంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని కూడా ఎదుర్కొని ప్రజా సంక్షేమ పథ కాలను అమలు చేశామని ఆయన గుర్తు చేశారు. విజయ్ తన ప్రమాణ స్వీకార ప్రసంగంలో గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పు మిగిల్చిందని చేసిన వ్యాఖ్యలను సైతం ప్రస్తావించారు. అప్పు పరిమితుల్లోనే ఉందని, ఫిబ్రవరి బడ్జెట్‌లోనే ఆర్థిక పరిస్థితిని స్పష్టం గా వివరించామన్నారు. అప్పుడే ఈ విషయం మీకు తెలియదా? అంటూ స్టాలిన్ ప్రశ్నించారు.

## మోదీ సభకు సమీపంలో పేలుడు పదార్థాలు సీజ్

- బెంగళూరులో ఘటన..!



**బెంగళూరులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో భద్రతా బలగాలు హై అలర్ట్ ప్రకటించాయి. ఆదివారం ఆయన పాల్గొననున్న కార్యక్రమాల ముందు నగరంలోని పలు ప్రాంతాల్లో విస్తృ త స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే అనుమానాస్పద వస్తువులు ప్రత్యక్షమవడం చర్చనీయాంశంగా మారింది. కనకపుర రోడ్డులోని కాగలిపుర సమీపంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ అంతర్జాతీయ కేంద్రం పరిసరాల్లో భద్రతా సిబ్బంది సాధారణ తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఫుట్‌పాత్ పక్కన రెండు జెలటిన్ స్టిక్స్ లభ్యమయ్యాయి. ఈ ప్రాంతం ప్రధాని కార్యక్రమ వేదికకు సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉండడంతో వెంటనే భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి.**

అనుమానాస్పద వస్తువులు కనిపించడంతో బాంబ్ స్క్వాడ్‌తో పాటు ఫోరెన్సిక్ బృందాలు రంగంలోకి దిగి ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ప్రాథమిక పరిశీలనలో అవి పేలుడు పదార్థాలుగా తేలడంతో పరిసరాలను పోలీసులు వెంటనే సీజ్ చేశారు. అధికారుల వివరాల ప్రకారం.. ఈ జెలటిన్ స్టిక్స్ లభించిన ప్రాంతం వేదికకు సమీపంలోనే ఉందని, అక్కడికి ఎలా వచ్చాయన్న కోణంలో దర్యాప్తు కొన సాగుతోందన్నారు. ఘటనకు సంబంధించి ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

ఇవి మైనింగ్ అవసరాల కోసం తీసుకువచ్చినవా.. లేక పర్యటనను లక్ష్యంగా చేసుకున్న కుట్రలో భాగమా అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీలను కూడా విశ్లేషిస్తున్నారు. ఇప్పటివరకు ఎలాంటి అధికారిక అరెస్టులు జరగలేదని అధికారులు తెలిపారు. ఈ పరిణామాల మధ్యనే ప్రధాని తన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ 45వ వార్షికోత్సవ వేడుకల్లో హాజరై, కొత్తగా నిర్మించిన ధ్యాన మందిరాన్ని ప్రారంభించారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇది ప్రశాంతంగా ముగియడంతో ఊపిరిపీల్చుకున్నారు.



## విజయ్ మంత్రివర్గంలో ఏకైక మహిళ..


- అతి పిన్నవయస్కురాలిగా రికార్డు

తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ తో పాటు తొమ్మిది మంది ఎమ్మెల్యేలు మంత్రిగా ప్రమాణం చేశారు. వారిలో శివకాశి ఎమ్మెల్యే సెల్వి ఎస్. కీర్తన కూడా ఉన్నారు. 28 ఏండ్ల వయస్సు లో మంత్రిగా నియమితురాలైన ఆమె అతి పిన్నవయస్కురాలిగా రికార్డుల్లో నిలిచారు. 1957 నుంచి మొదటి సారి గెలుపొందిన కాంగ్రెస్, ద్రవిడ పార్టీయేతర వ్యక్తిగా, తొలి మహిళా ఎమ్మెల్యేగా, టీవీకేలో అత్యంత పిన్న వయస్కురాలైన ఎమ్మెల్యేగా నిలిచారు.



## 'గుట్ట'కు పోటెత్తారు..

**వరుస సెలవులతో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. రాష్ట్రం నలుమూలల నుంచి ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయం కిటకిటలాడింది. స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. దీంతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ఆలయ కారిడార్లు, కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం ప్రాంతాలు భక్తులతో సందడిగా కనిపించాయి. నిత్య కల్యాణం, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, లడ్డూ ప్రసాదం కౌంటర్లు, వాహనాల పార్కింగ్ ప్రాంతాల్లోనూ భారీ రద్దీ నెలకొంది. ఉచిత దర్శనానికి సుమారు రెండు గంటలకుపైగా సమయం పట్టిందని, ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతోందని ఆలయ అధికారులు పేర్కొన్నారు.**



## ఇంట్లోనే మేకప్ వేసుకోండి.. బ్యూటీ పార్లర్ బిల్లు తగ్గించుకోండి..

అందంగా కనిపించాలంటే అలంకరణ ఎంతో అవసరం. ప్రస్తుత రోజుల్లో ప్రతి చిన్న ఫంక్షన్ కు కూడా బ్యూటీ పార్లర్ కు వెళ్లడం కామన్ అయిపోయింది. ఇక వాళ్లు కూడా గట్టిగానే ఫీజులు గుంజుతున్నారు. అయితే బ్యూటీ పార్లర్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కొన్ని సింపుల్ టిప్స్ తో ఇంట్లోనే అందంగా మేకప్ చేసుకోవచ్చు. ఆ టిప్స్ ఏంటో ఈ కథనంలో తెలుసుకుందాం..

**ఫేస్ క్లీనింగ్**

మేకప్ చేసుకోవడానికి ముందుగా ఫేస్ క్లీనింగ్ అనేది చాలా ముఖ్యం. ముఖంలో మెరుపు రావాలంటే మేకప్ వేసుకోవడానికి రెండు గంటల ముందు అలోవెరా జెల్ రాసుకోవాలి. ఆ తర్వాత మీరు మేకప్ వేసుకుంటే, మీ మేకప్ చాలా గ్లోగా కనిపిస్తుంది. అలోవెరా జెల్ అప్లై చేసుకున్న 10 నిమిషాల తర్వాత మీ ముఖాన్ని ఫేస్ వాష్‌తో కడుక్కోండి. ఆపై ముఖానికి మంచి మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఇది ముఖ చర్మానికి తేమను అందిస్తుంది. ఈ విధంగా మీ ముఖం మేకప్ కోసం సిద్ధంగా ఉండండి.

**ప్రైమర్ :**

ఏ రకమైన మేకప్ అయినా వేసుకునే ముందు, మాయిశ్చరైజేషన్,ఆ తర్వాత ప్రైమర్ అప్లై చేయడం చాలా ముఖ్యం. ఈ రెండు అప్లై చేయడం వల్ల ముఖంపై బేస్ సిద్ధంగా ఉంటుంది. ఇవి అప్లై చేయడం వల్ల వల్ల మీ మేకప్ ఎక్కువ సేపు ఉంటుంది. ప్రైమర్‌ను అప్లై చేయడం వల్ల కలిగే మరో ప్రయోజనం ఏటంటే, ముఖంపై ఉన్న మొటిమలు , మచ్చలు చాలా వరకు కనిపించకుండా ఉంటాయి.

**ఫౌండేషన్ :**

ప్రైమర్‌ను అప్లై చేసిన తర్వాత, ఫౌండేషన్‌ను అప్లై చేయండి. దీని కోసం, ఫౌండేషన్‌లో కొంత ఫేస్ క్రీమ్ మిక్స్ చేయండి. తద్వారా ఫౌండేషన్ బాగా మిక్స్ అవుతుంది. అప్పుడు మొత్తం ముఖంపై దీనిని అప్లై చేయండి. ఫౌండేషన్ ఎల్లప్పుడూ మీ చర్మం కంటే తేలికగా ఉండాలి. మీ ముఖంపై ఎక్కువ ఫౌండేషన్ రాసుకోకూడదని గుర్తుంచుకోండి.

**బ్లషర్, హైలైటర్ :**


ఫౌండేషన్ అప్లై చేసిన తర్వాత, బ్లషర్ ఉపయోగించండి. దీన్ని ఉపయోగించేటప్పుడు ఇందులో చాలా లేత రంగులు ఉపయోగించాలని గుర్తుంచుకోండి. లైట్ మేకప్ కోసం పీచ్ , పింక్ కలర్ బ్లషర్స్ వంటివి వాడితే చాలా బాగుంటుంది. మీరు ఏ రంగును ఎంచుకున్నా సరే అది మీ బుగ్గలపై ఎక్కువగా అప్లై చేయకూడదని గుర్తుంచుకోండి. ఒక వేళ మీరు హైలైటర్‌ను ఉపయోగించాలని అనుకుంటే మంచి కలర్ అప్లై చేయండి. ఇది మీ లుక్ సహజంగా కనిపించేలా చేస్తుంది.

**కనుబొమ్మలు అందంగా అలంకరించుకోండి..**

ఫేస్ మేకప్ తర్వాత, మీరు ఐ మేకప్ చేసినప్పుడు, అత్యంత ముఖ్యమైంది కాజల్.. ఎందుకంటే అది లేకుండా కళ్ళు నిస్తేజంగా కనిపిస్తాయి. ఇందుకోసం మీరు బ్రాండెడ్ కంపెనీ కాజల్‌ని మాత్రమే ఉపయోగించండి. ఆ తర్వాత ఐలైనర్ ను కూడా అప్లై చేయండి. దీంతో మీ మేకప్ పూర్తవుతుంది.

**అందమైన పెదాల కోసం..**

మేకప్‌లో లిప్‌స్టిక్‌కు అత్యంత ఆకర్షణ ఉంటుంది. మీరు మీ ఎంపిక ప్రకారం లిప్‌స్టిక్‌ను ఎంచుకోండి. ఎందుకంటే మీ స్కిన్ టోన్ ప్రకారం మీకు ఏ రంగు లిప్‌స్టిక్ సరిపోతుందో మీకు తెలుస్తుంది. నేచురల్ లుక్ కావాలంటే మరీ బ్రైట్ షేడ్ కాకుండా లైట్ కలర్ లిప్ స్టిక్ మాత్రమే ఉపయోగించండి.



## పరగడుపున గ్లాస్ వేడినీళ్లు తాగేయండి.. అద్భుతాలు జరుగుతాయి

ప్రస్తుతం ఆరోగ్యం ఎంతో ప్రాధాన్యఅంశంగా మారిపోయింది. జీవనశైలి, ఆహారపు అలవాట్లతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. అందుకే మనం ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని టిప్స్ కచ్చితంగా ఫాలో కావాలి. శారీరక శ్రమ చేయాలి.. కేలరీస్ కరిగించుకోవాలి. పొద్దున్నే పరగడుపున ఓ గ్లాస్ వేడినీళ్లు తాగితే అనేక ఆరోగ్య సమస్యలు దూరం అవుతాయని నిపుణులు సూచిస్తున్నారు. వేడి నీరు తాగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు అంటున్నారు. ఉదయాన్నే వేడి నీరు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో అనారోగ్య సమస్యలు రాకుండా కాపాడుతుంది.

**గ్యాస్ట్రిక్ సమస్యలు దూరం**

గ్యాస్ట్రిక్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి వేడి నీరు బాగా సాయపడుతుంది. తిన్న ఆహారం జీర్ణం కావడానికి వేడి నీరు ఉపయోగపడుతుంది.

**మలబద్ధకం దూరం**

మలబద్దకం సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు పరిగడుపున వేడి నీరు తాగడం వల్ల నొప్పి లేకుండా సులభంగా విసర్జన అవుతుంది. దీర్ఘకాలికంగా మలబద్దకం సమస్యలను తగ్గిస్తుంది.

**వెయిట్ లాస్..**

ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు తాగడం వల్ల తొందరగా బరువు తగ్గించడంలో సాయపడటంతో పాటు ఆకలిని నియంత్రిస్తుంది. బాడీలో ఉన్న వ్యర్థ పదార్థాలను పంపించడంలో వేడి నీరు ఉపయోగపడుతుంది. అలాగే రక్త ప్రసరణను పెంచుతుంది.



## బ్రౌన్ రైస్ మంచిదేనా? నిజంగానే ఇన్ని లాభాలు ఉన్నాయా?

ఇటీవల స్థూలకాయం పెద్ద సమస్య. వీటితో పాటు బీపీ, షుగర్లు కామన్ అయిపోయాయి. శారీరక శ్రమ లేకపోవడం.. ఆఫీసులో, ఇంట్లో కుర్చీలకు అతుక్కుపోవడంతో అనేక రకాల ఇతర ఆరోగ్య సమస్యలు కూడా వస్తున్నాయి. అందుకే చాలా మంది ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకుంటున్నారు. వైట్ రైస్ ఎక్కువగా తీసుకోవడం వల్ల సమస్యలు వస్తున్నాయని.. చాలా మంది బ్రౌన్ రైస్ తింటున్నారు. బ్రౌన్ రైస్ నిజంగానే మంచిదేనా? అసలు ఈ బ్రౌన్ రైస్ తీసుకోవడం వల్ల ఎటువంటి ప్రయోజనాలు ఉన్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం..



**ఎందుకు బ్రౌన్ రైస్ బెటర్?**

బ్రౌన్ రైస్ బయట ఉండే రక్షిత షెల్ వల్ల ఆరోగ్యకరమైన బియ్యంగా పరిగణిస్తారు. దీనిని పొట్టు అని పిలుస్తారు. తెల్ల బియ్యం వలె కాకుండా.. బ్రౌన్ రైస్ ఊక పొరను కలిగి ఉంటుంది. ఇది గణనీయమైన పోషకాలను కలిగి ఉంటుందని ఆహార నిపుణులు చెబుతన్నారు. బ్రౌన్ రైస్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఒక క్రమపద్ధతిలో ఉంచేందుకు తోడ్పడుతుంది. మధుమేహంతో బాధపడే వారికి ఇది అద్భుతమైన ఆహార ఎంపిక. రోజూ అరకప్పు అన్నం తినే వారికి మధుమేహం వచ్చే ప్రమాదం 60% తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మరోవైపు పాలిష్ చేసిన బియ్యాన్ని క్రమం తప్పకుండా తీసుకునే వారికి మధుమేహం వచ్చే అవకాశాలు వంద రెట్లు పెరుగుతున్నట్లు గుర్తించారు.

**ఫైబర్ అధికంగా ఉంటుంది**

బ్రౌన్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కార్సినోమాను నివారించడంలో సహాయపడే ఆహారాల జాబితాలో ఇది అగ్రస్థానంలో ఉంది. సహజంగా బియ్యంలో ఉండే అధిక స్థాయి ఫైబర్ దీనికి కారణమని చెప్పవచ్చు. ఈ ఫైబర్స్ శరీరంలోని టాక్సిన్స్‌పై ఇంకా క్యాన్సర్‌కు కారణమయ్యే పదార్థాలతో పోటిపడతాయి. తద్వారా వాటిని తొలగించి.. పెద్దపేగు గోడకు అటాచ్ చేయకుండా ఉంచుతుంది.

**యాంటీఆక్సిడెంట్లు**

బ్రౌన్ రైస్‌లో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆక్సిజన్ ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టానికి వ్యతిరేకంగా తమ రక్షణను విస్తరింపజేస్తాయి. ఇందులో సూపర్ ఆక్సైడ్ డిస్ముటేస్ అనే ముఖ్యమైన యాంటీ ఆక్సిడెంట్ ఎంజైమ్ ఉంటుంది. ఇది శక్తి ఉత్పత్తి సమయంలో ఆక్సీకరణ నష్టం నుంచి కణాలను రక్షిస్తుంది.

**బరువు తగ్గడానికి**

అన్నంలోని ఫైబర్ కంటెంట్ పేగు పనితీరును గరిష్ట స్థాయిలో ఉంచుతుంది. ఎందుకంటే ఇది జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. డైట్‌లో క్రమబద్ధతను కోరుకునే వారికి.. రోజువారీ ఆహారంలో బ్రౌన్ రైస్ తీసుకుంటే మంచిది. అదనంగా తక్కువగా తీసుకున్నా.. కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. కార్డియోపతి, అధిక కొలెస్ట్రాల్ సంభావ్యతను తగ్గిస్తాయని పలు అధ్యయనాలు నిరూపించాయి.



## 10 వారాల్లో రూ.లక్ష కోట్ల నష్టం..

### త్వరలో 'పెట్రో' షాక్ తప్పదా?



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయంగా పెరిగిన ఇంధన ధరలతో ప్రభుత్వరంగ చమురు కంపెనీలు భారీ నష్టాలు చవిచూస్తున్నాయి. మూడు సంస్థలూ కలిపి రోజుకు రూ.1600-1700 కోట్ల మేర నష్టపోతున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. గడిచిన 10 వారాల్లో రూ.1 లక్ష కోట్ల మేర నష్టాలు చవిచూసినట్లు తెలిపాయి. భారీ నష్టాల నేపథ్యంలో త్వరలోనే పెట్రో షాక్ తప్పదని తెలుస్తోంది.

ఇరాన్-అమెరికా ఉద్రిక్తతలు మొదలై, అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పటికీ దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పూ చేయలేదు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ పాత ధరకే విక్రయిస్తున్నాయి. దీంతో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ విక్రయాలపై మూడు సంస్థలూ కలిపి రోజుకు రూ.1600-1700 కోట్లు చొప్పున గడిచిన పది వారాల్లో రూ.1 లక్ష కోట్లు నష్టపోయినట్టు సమాచారం. ఈ పరిస్థితుల్లో క్రూడాయిల్ కొనుగోలుకు మూలధనం సమకూర్చుకోవడానికి అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంటుందని, మూలధన వ్యయాలకు సంబంధించిన కాలవ్యవధులను సమీక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడుతుందని చమురు రంగ నిపుణులు విశ్లేషించారు.

పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు అనేది రాజకీయ అంశమని, దీనిపై ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని మరో వ్యక్తి తెలిపారు. చమురు ధరల పెంపు అనివార్యమని, అయితే ఎంత మొత్తం? ఎప్పుడు చేపడతారనేది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. జపాన్, యూకే వంటి దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలను 30 శాతం పెంచాయని గుర్తుచేశారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకం ప్రభుత్వం తగ్గించదన్నారు. దీనివల్ల ప్రభుత్వం కూడా రూ.14వేల కోట్ల ఆదాయం కోల్పోతోందన్నారు.

## బుల్లెట్ రాజా రాయల్ ఎన్‌ఫీల్డ్

### ప్రపంచంలోని బలమైన వాహన బ్రాండ్లలో మూడో స్థానం



**న్యూఢిల్లీ:** కుర్రకారు మనసు దోచుకున్న దేశీయ బుల్లెట్ బ్రాండు 'రాయల్ ఎన్‌ఫీల్డ్'.. ప్రపంచ విపణిలోనూ దుమ్మురేపుతోంది. ప్రపంచంలోని బలమైన వాహన బ్రాండ్లలో మూడో స్థానాన్ని పొందింది. ఈ క్రమంలో ఆడి, ఫెరారీ లాంటి అంతర్జాతీయ దిగ్గజ బ్రాండ్లనూ వెనక్కి నెట్టింది. 2026 సంవత్సరానికి బ్రాండ్ ఫైనాన్స్ రూపొందించిన బలమైన వాహన బ్రాండ్ల జాబితాలో టయోటా, బీఎండబ్ల్యూలు తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. బ్రాండ్ స్ట్రెంథ్ సూచీలో 100 పాయింట్లకు 88.6 పాయింట్ల స్కోర్, ఏఏఏ రేటింగ్‌ను సాధించిన రాయల్ ఎన్‌ఫీల్డ్ మూడో స్థానంలో నిలిచింది. ఆడికి నాలుగో స్థానం, ఫెరారీకి ఏడో స్థానం లభించింది. భారత్‌కు చెందిన టాటా మోటార్స్ బ్రాండు అయిదో స్థానంలో నిలవగా.. మారుతీ సుజుకీ 6వ ర్యాంకును, మహీంద్రా అండ్ మహీంద్రా 8వ ర్యాంకును, హీరో మోటోకార్ప్ 10వ ర్యాంకును పొందాయి.

ప్రపంచంలోని 10 బలమైన వాహన బ్రాండ్లలో భారత్ నుంచి 5 కంపెనీలు చోటు దక్కించుకోవడం గమనార్హం. అంతర్జాతీయంగానూ రాయల్ ఎన్‌ఫీల్డ్‌కు ఆదరణ పెరుగుతోందనడానికి తాజాగా ఆ సంస్థ సాధించిన ర్యాంకే నిదర్శనం. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 80కి పైగా దేశాల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్‌కు కార్యకలాపాలు ఉన్నాయి. ఇక ప్రపంచంలోని అత్యంత విలువైన బ్రాండ్లలో టయోటా అగ్రస్థానంలో నిలిచింది. మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ రెండు, మూడో స్థానంలో ఉన్నాయి. అత్యధిక విలువున్న 10 వాహన బ్రాండ్లలో భారత్ నుంచి ఏ సంస్థకూ చోటు దక్కలేదు.

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు..

### నెలకు రూ.30 వేల కోట్ల నష్టం..



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వరంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు భారీ నష్టాలను చవిచూస్తున్నాయి. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ సిలిండర్ ధరలను స్థిరంగా ఉంచేందుకు నెలకు సుమారు రూ.30,000 కోట్ల మేర నష్టాన్ని భరిస్తున్నాయి. ఈ విషయాన్ని తాజాగా విడుదలైన నివేదికలు వెల్లడించాయి.

హోర్ముజ్ జలసంధిని మూసివేయడం వల్ల ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 100 డాలర్లు కూడా దాటేసింది. అయినప్పటికీ దేశీయంగా మాత్రం పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలు పెరగకుండా ప్రభుత్వం నియంత్రిస్తోంది. అంతర్జాతీయంగా ధరలు పెరిగినా వినియోగదారులపై వెంటనే భారం పడకుండా ప్రభుత్వ ఆయిల్ సంస్థలే అదనపు ఖర్చును భరిస్తున్నాయి. దీంతో ఆయా సంస్థలకు రోజుకు రూ.700 కోట్ల మేర, నెలకు రూ.30 వేల కోట్ల మేర నష్టం వాటిల్లుతోందట.

ముడి చమురు సంక్షభం కారణంగా ప్రపంచంలోని పలు దేశాల్లో చమురు ధరలు భారీగా పెరిగాయి. స్పెయిన్‌లో అత్యధికంగా 34 శాతం మేర పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. ఇక, జపాన్, ఇటలీ, ఇజ్రాయెల్‌లో 30 శాతం, జర్మనీలో 27 శాతం, బ్రిటన్‌లో 22 శాతం మేర చమురు ధరలు పెరిగాయి. మన దేశంలో మాత్రం చమురు ధరలు పెరగకుండా ప్రభుత్వం నియంత్రిస్తోంది. పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని పది శాతం మేర తగ్గించింది.

# భువనేశ్వర్ మ్యాజిక్..

### ముంబై ఇండియన్స్ తడబాటు

### ఐపీఎల్ 2026లో భాగంగా ఆర్సీబీతో ముంబై ఇండియన్స్ మ్యాచ్


### 20 ఓవర్లలో 7 వికెట్లకు 166 పరుగులు చేసిన ముంబై

### 4 వికెట్లతో చెలరేగిన బెంగళూరు బౌలర్ భువనేశ్వర్ కుమార్

### ముంబై ఇన్నింగ్స్‌లో తిలక్ వర్మ అర్ధ శతకం



**రాయ్‌పూర్:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)తో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఓ మోస్తరు స్కోరుకే పరిమితమైంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై, నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేసింది. బెంగళూరు బౌలర్ భువనేశ్వర్ కుమార్ (4/23) అద్భుత ప్రదర్శనతో ముంబై బ్యాటింగ్‌ను దెబ్బతీశాడు. తిలక్ వర్మ (57) అర్ధ శతకంతో రాణించాడు.



టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆర్సీబీకి బౌలర్లు శుభారంభం ఇచ్చారు. ముఖ్యంగా భువనేశ్వర్ కుమార్ తన పదునైన బౌలింగ్‌తో ముంబై టాపార్డర్‌ను కుప్పకూల్చాడు. ఓపెనర్ రోహిత్ శర్మ (22) దూకుడుగా ఆడినా, భువీ బౌలింగ్‌లోనే ఔటయ్యాడు. ఆ తర్వాతి బంతికే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (0) గోల్డెన్ డక్‌గా వెనుదిరగడంతో ముంబై 28 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

ఈ దశలో క్రీజులోకి వచ్చిన నమన్ ధీర్ (47), తిలక్ వర్మతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 82 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ధాటిగా ఆడుతున్న ధీర్‌ను రసిఖ్ సలామ్ దార్ ఔట్ చేయగా, అర్ధ శతకం పూర్తి చేసుకున్న తిలక్ వర్మను కూడా భువనేశ్వర్ పెవిలియన్ చేర్చాడు. దీంతో ముంబై భారీ స్కోరు ఆశలకు గండిపడింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్‌కు తోడుగా హేజిల్‌వుడ్, రసిఖ్ సలామ్, షెపర్డ్ తలో వికెట్ పడగొట్టారు.

## వైభవ్ విధ్వంసం కంటే.. గుజరాత్ నిలకడే బెటర్: హెడెన్

**న్యూఢిల్లీ:** భారీ స్కోర్ మ్యాచ్‌ల్లో దూకుడైన బ్యాటింగ్ చూడ ముచ్చటగా ఉన్నా.. నిలకడైన స్ట్రైక్ రేట్‌తో సుదీర్ఘంగా ఆడితేనే విజయం వరిస్తుందని గుజరాత్ బ్యాటింగ్ కోచ్ మాథ్యూ హెడెన్ అభిప్రాయపడ్డాడు. రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో కెప్టెన్ గిల్, ఓపెనర్ సాయి సుదర్శన్‌ల బ్యాటింగ్‌ను అతడు పొగడ్తలతో ముంచెత్తాడు. ఈ క్రమంలో రాజస్థాన్ ఓపెనర్ సూర్యవంశీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

"వైభవ్ సూర్యవంశీ 300 స్ట్రైక్‌రేట్‌తో 30 పరుగులు చేయడం ఉత్తేజకరంగా అనిపించినా.. మీరు 220 పరుగులకు పైగా లక్ష్యాన్ని ఛేదిస్తుంటే నిలకడగా.. సుదీర్ఘ సమయం క్రీజులో ఉండటం అవసరం. మా వద్ద ఉన్న టాప్-3 ఆటగాళ్లు 150 స్ట్రైక్ రేటు వద్ద నిలకడగా ఆడగలరు.

వాస్తవానికి అలా బ్యాటింగ్ చేయడం కష్టం. కానీ, మా వాళ్లు సుదర్ఘీ కాలంగా నిలకడగా ఆడుతున్నారు. ఇది కేవలం పవర్ ప్లేకే పరిమితం కాకుండా.. ఇన్నింగ్స్ సగం వరకు కొనసాగుతుందన్నారు. వారి ఫిట్‌నెస్, టెస్టులు, వన్డేల అనుభవం ఇక్కడ ఉపయోగపడుతోందని వివరించారు.

రాజస్థాన్‌కు మా వాళ్లు బలమైన టార్గెట్‌ను ఇచ్చారు. గతంలో మేము చేసిన పలు 160 రేంజి స్కోర్ల కంటే ఇది భిన్నమైంది. రాజస్థాన్ వంటి ఎక్స్‌ఫ్యాక్టర్ జట్టుపై సవాళ్లను ఎదుర్కోవడం బాగుంది" అని హెడెన్ అభిప్రాయపడ్డాడు.




ఈ మ్యాచ్‌లో ఓపెనర్ గిల్ 160, బట్లర్ 151 స్ట్రైక్‌రేట్‌తో రాణించారు. ఇక సుదర్శన్ ఈ సీజన్ మొత్తంలో 157 స్ట్రైక్‌రేట్‌తో ఆడి 440 పరుగులు సాధించడం విశేషం.

### రాజస్థాన్ పేరిట ఓ పేలవ రికార్డ్

ఈ సీజన్‌లో రాజస్థాన్ ఓ పేలవమైన రికార్డును మూటగట్టుకొంది. నిన్నటి మ్యాచ్‌లో గుజరాత్ 229 పరుగులు చేయడంతో.. ఈ సీజన్‌లో ప్రత్యర్థులు 7 సార్లు 200ం స్కోర్లు చేసిన తొలిజట్టుగా రాజస్థాన్ నిలిచింది. గత సీజన్‌లో సన్ రైజర్స్, రాజస్థాన్, లఖనవూ, పంజాబ్ జట్లపై ప్రత్యర్థులు ఏడేసి సార్లు 200ం స్కోర్లు చేశారు. ఈ మ్యాచ్‌లో మూడు సిక్సర్లు బాదిన వైభవ్ సూర్యవంశీ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. టీ20 క్రికెట్లో వేగంగా 100 సిక్సర్లు బాదిన క్రికెటర్‌గా వైభవ్ ఘనత సాధించాడు. 514 బంతుల్లోనే ఈ ఫీట్ అందుకున్నాడు.

## సొంతగడ్డపై సీఎస్కే సూపర్ ఛేజింగ్...

### బ్యాటింగ్‌లో ఉర్విల్ పటేల్ హీరోయిజం

### చెపాక్‌లో లక్నోపై చెన్నై సూపర్ కింగ్స్ ఘన విజయం

### 204 పరుగుల భారీ లక్ష్యాన్ని 19.2 ఓవర్లలోనే ఛేదించిన సీఎస్‌కే

### 23 బంతుల్లో 65 పరుగులతో ఉర్విల్ పటేల్ విధ్వంసకర బ్యాటింగ్

### లక్నో తరఫున 33 బంతుల్లో 85 పరుగులు చేసిన జోష్ ఇంగ్లిస్

### ఐదు వికెట్ల తేడాతో గెలిచి పాయింట్ల పట్టికలో ముందుకు దూసుకెళ్లిన చెన్నై

**చెన్నై:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో భాగంగా చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై చెన్నై సూపర్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. పరుగుల వరద పారిన ఈ మ్యాచ్‌లో 204 పరుగుల భారీ లక్ష్యాన్ని చెన్నై జట్టు మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నోకు ఓపెనర్ జోష్ ఇంగ్లిస్ (33 బంతుల్లో 85; 5 ఫోర్లు, 10 సిక్సర్లు) విధ్వంసకర ఆరంభాన్నిచ్చాడు. పవర్ ప్లేలోనే లక్నో స్కోరు 91 పరుగులకు చేరింది. అయితే ఇంగ్లిస్ ఔటైన తర్వాత లక్నో వరుసగా వికెట్లు కోల్పోయింది. చివర్లో షాబాజ్ అహ్మద్ (25 బంతుల్లో 43 నాటౌట్) రాణించడంతో లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగుల భారీ స్కోరు సాధించింది. చెన్నై బౌలర్లలో జేమీ ఓవర్టన్ 3 వికెట్లు పడగొట్టాడు.

భారీ లక్ష్య ఛేదనలో చెన్నైకి శుభారంభం దక్కింది. సంజూ శాంసన్ (14 బంతుల్లో 28) మెరుపులు మెరిపించగా, అనంతరం క్రీజులోకి వచ్చిన ఉర్విల్ పటేల్ (23 బంతుల్లో 65; 2 ఫోర్లు, 8 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఐపీఎల్ రికార్డు సమం చేస్తూ, కేవలం 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (28 బంతుల్లో 42) అతనికి చక్కటి సహకారం అందించాడు. మధ్యలో కొన్ని వికెట్లు కోల్పోయి కాస్త తడబడినట్టు కనిపించినా, చివర్లో శివమ్ దూబే (7 బంతుల్లో 15ని), ప్రశాంత్ వీర్ (12 బంతుల్లో 17ని) ప్రశాంతంగా ఆడి జట్టుకు విజయాన్ని అందించారు.



# సీనియర్లకే మరో ఛాన్స్..

### ఇద్దరు పేసర్లతో ప్రపంచకప్ స్క్వాడ్..!

**న్యూఢిల్లీ:** మహిళల టీ20 ప్రపంచకప్ సమీపిస్తున్నందున బంగ్లాదేశ్ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. నిగర్ సుల్తానా కెప్టెన్‌గా పదిహేను మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది. గత ఎడిషన్ స్క్వాడ్‌లోని 11 మందికి మళ్లీ చోటు దక్కగా.. సీనియర్ షర్మీన్ సుల్తానా స్థానంలో టాపార్డర్ బ్యాటర్ తేజ్ నెహర్‌కు సెలెక్టర్లు అవకాశమ ఇచ్చారు. అయితే.. అందర్నీ ఆశ్చర్య పరుస్తూ ఈ ఐసీసీ ఈవెంట్‌లో ఇద్దరు పేసర్లతోనే బంగ్లా జట్టు ఆడనుంది.

అంతర్జాతీయ క్రికెట్‌లో పొట్టి ప్రపంచకప్ పండుగకు బంగ్లాదేశ్ మహిళల జట్టు సిద్ధమవుతోంది. స్క్వాడ్ ఎంపిక అనంతరం చీఫ్ సెలెక్టర్ సజాద్ అహ్మద్ మాట్లాడుతూ ఇద్దరు పేసర్లను మాత్రమే తీసుకోవడంపై వివరణ ఇచ్చాడు. 'బంగ్లాదేశ్ బృందంలో ఇద్దరు పేసర్లు ఉండడానికి కారణం పేసర్లు త్వరగా గాయపడుతారు. పైగా ఇంగ్లండ్‌లో వికెట్ ఒకప్పటిలా పేస్‌కు కాకుండా ఉపఖండం మాదిరిగా ఉంటుందని తెలిసింది. అంటే.. స్పిన్నర్లకు అనుకూలిస్తాయి. సో.. అందుకే స్పిన్నర్లపై నమ్మకం ఉంచాం. వన్డేల్లో రాణిస్తున్న షర్మీన్ సుల్తానా బదులు తేజ్ నెహర్‌ను ఎంపిక చేయడానికి కారణముంది. నెహర్ వైవిధ్యమైన ప్లేయర్. ఆమె ఓపెనింగ్ నుంచి ఆరో స్థానంలో ఎక్కడైనా ఆడగల సమర్థురాలు. డెత్ ఓవర్లలో తను గొప్పగా ఆడగలదు' అని సజాద్ వెల్లడించాడు. అంతేకాదు ఫార్మాట్‌కు తగ్గట్టుగా దూకుడైన ఆట ఆడేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నాడు.

'బంగ్లాదేశ్ జట్టు డిఫెన్స్ స్టయిల్ బ్యాటింగ్ అతిపెద్ద సమస్యగా మారింది. ఒక్కరాత్రిలోనే అంతా మారిపోతుందని నేను చెప్పను. కానీ, ఈ సమస్యను పరిష్కరించేందుకు సెలెక్టర్లు ప్రయత్నిస్తున్నారు' అని సజాద్ తెలిపాడు. టాపార్డర్‌లో నిగర్ సుల్తానా, షర్మీన్ అక్తర్, శోభనా మొస్త్రే, తేజ్ నెహర్ కీలకం కానున్నారు. నిరుడు భారత్, శ్రీలంక ఆతిథ్యమిచ్చిన వన్డే వరల్డ్‌కప్‌లో మెరిసిన యువ పేసర్ మరుఫా అక్తర్‌తో పాటు ఫరిహా ఇస్లాం కొత్త బంతిని పంచుకోనుంది. వరల్డ్‌కప్ సన్నాహకాల్లో భాగంగా నెదర్లాండ్స్, స్కాట్లాండ్‌తో ముక్కోణపు సిరీస్ ఆడనుంది. ఇంగ్లండ్ వేదికగా జూన్12 నుంచి పొట్టి ప్రపంచకప్ మొదలవ్వనుంది.



బంగ్లాదేశ్ ప్రపంచకప్ స్క్వాడ్: నిగర్ సుల్తానా జోటీ(కెప్టెన్), నహిదా అక్తర్(వైస్ కెప్టెన్), షర్మీన్ అక్తర్, శోభనా మొస్త్రే, షోర్నా అక్తర్, రీతు మోని, రబేయ ఖాన్, పాహిమా ఖాతూన్, ఫరీహ ఇస్లాం, మరుఫా అక్తర్, షాంజిద అక్తర్, సుల్తానా ఖాతున్, దిలరా అక్తర్, జుయైరియా ఫిర్దౌస్, తాజ్ నెహర్.

MOVIE TIME

### షారుఖ్ ఖాన్ 'కింగ్' సెట్స్‌లో


# రణ్‌వీర్ సింగ్ సందడి..



**టాకీస్:** బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కింగ్' షూటింగ్ ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో శరవేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా సెట్స్‌లో బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రత్యక్షమవ్వడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తన భార్య దీపికా పదుకోన్ ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో నటిస్తుండటంతో, ఆమెకు మద్దతుగా రణ్‌వీర్ తన ముద్దుల కుమార్తె దువాతో కలిసి అక్కడికి వెళ్లారు. షూటింగ్ విరామ సమయంలో రణ్‌వీర్ ఎంతో సరదాగా గడిపారు. బ్లాక్ టీ-షర్ట్, కార్గో ప్యాంట్, సన్ గ్లాసెస్ మరియు బీనీ టోపీతో స్టైలిష్‌గా కనిపించిన ఆయనను చూసి అభిమానులు ఎగబడ్డారు. రణ్‌వీర్ కూడా ఏమాత్రం తడుముకోకుండా వారితో సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. దీనికి సంబంధించిన ఫోటోలు మరియు వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో గౌరి ఖాన్ నిర్మిస్తున్న ఈ 'కింగ్' చిత్రం ద్వారా షారుఖ్ ఖాన్ తన కుమార్తె సుహానా ఖాన్‌తో కలిసి తొలిసారి వెండితెరపై కనిపించబోతున్నారు.

# 'మనీ హెయిస్ట్' ముగియలేదు..

### గ్లింప్స్‌తో సర్‌ప్రైజ్



**టాకీస్:** 'మనీ హెయిస్ట్' అభిమానులకు ఓటీటీ సంస్థ 'నెట్‌ఫ్లిక్స్' సర్‌ప్రైజ్ ఇచ్చింది. 'మనీ హెయిస్ట్' కొనసాగుతున్నట్టు ప్రకటిస్తూ గ్లింప్స్‌ను రిలీజ్ చేసింది. ఈ వెబ్‌సిరీస్‌లోని కీలక పాత్ర ప్రధానంగా రూపొందిన 'బెర్లిన్' సీజన్ 2 మరికొన్ని రోజుల్లో స్ట్రీమింగ్ కానున్న సందర్భంగా ఈ వివరాలు వెల్లడించడం గమనార్హం. గ్లింప్స్‌లో గత సీజన్లలోని సన్నివేశాలు చూపిస్తూ.. 'డబ్బుతో మొదలైంది. తర్వాత బంగారం. ఆ తర్వాత వెలకట్టలేని నిధి. కానీ, పోరాటం పూర్తి కాలేదు' అంటూ రాబోయే ప్రాజెక్టుపై ఆసక్తి రేకెత్తించారు మేకర్స్. మరి, 'మనీ హెయిస్ట్' కొత్త సీజన్ రాబోతోందా? ఇంకేదైనా ప్లాన్ చేశారా? తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. ఈ స్పానిష్ వెబ్‌సిరీస్ అనేక భాషల్లో అనువాదమై, యువతను విశేషంగా అలరించిన సంగతి తెలిసిందే. 1.3 బిలియన్ (100 కోట్లకుపైగా) అవర్స్‌తో ఓటీటీలో సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఈ సిరీస్ మొదటి రెండు భాగాల్లో కనిపించే కీలక పాత్ర బెర్లిన్‌తో ఈ కథా నేపథ్యాన్ని విస్తరించారు. 'మనీ హెయిస్ట్'కు ముందు అతడు చేసిన మరో దోపిడీతో రూపొందిన సిరీసే 'బెర్లిన్'. ఇది 2023లో రిలీజ్ కాగా.. సీజన్ 2 ఈ నెల 15 నుంచి 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ కానుంది.


### ఆసక్తికరంగా

# 'దృశ్యం 3' ట్రైలర్..

**టాకీస్:** భారతీయ సినీ పరిశ్రమలో సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలకు ప్రత్యేకమైన గుర్తింపు తీసుకొచ్చిన 'దృశ్యం' ఫ్రాంచైజీ నుంచి వస్తున్న మూడో భాగం 'దృశ్యం 3'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన రెండు భాగాలు అద్భుతమైన కథనం, ఉత్కంఠభరిత ట్విస్టులతో ప్రేక్షకులను కట్టిపడేశాయి. ఇప్పుడు అదే మ్యాజిక్‌ను మరింత పెద్ద స్థాయిలో చూపించేందుకు దర్శకుడు జీతూ జోసెఫ్ సిద్ధమయ్యారు. శనివారం విడుదలైన 'దృశ్యం 3' ట్రైలర్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ట్రైలర్‌ను బట్టి చూస్తే ఈసారి కథ మరింత డార్క్, ఇంటెన్స్‌గా ఉండబోతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. "గతం ఎప్పటికీ నిశ్శబ్దంగా ఉండదు.. అది సరైన సమయం కోసం ఎదురుచూస్తుంది" అనే డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుండగా, జార్జ్ కుట్టి పాత్రలో మోహన్ లాల్ మరోసారి తన నటనతో ఆకట్టుకున్నారు.

గత రెండు భాగాల్లో పోలీసుల దర్యాప్తు ప్రధానంగా సాగిన కథ.. ఈసారి కొత్త మలుపు తిరిగింది. దర్శకుడు జీతూ జోసెఫ్ ఈసారి మీడియా ఇన్వెస్టిగేషన్‌ను కథలో కీలక అంశంగా చూపించారు. వరుణ్ ప్రభాకర్ కేసు వెనుక ఉన్న నిజాలను వెలికితీయడానికి ఇద్దరు యువ జర్నలిస్టులు రంగంలోకి దిగడం కథలో ఆసక్తిని మరింత పెంచుతోంది. జార్జ్ కుట్టి కుటుంబం చుట్టూ మళ్లీ అనుమానాలు ముసురుకుంటుండగా, మీడియా విచారణతో పరిస్థితులు మరింత క్లిష్టంగా మారినట్లు ట్రైలర్‌లో చూపించారు.



**టాకీస్:** చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తోంది ఇస్మార్ట్ భామ నభా నటేశ్. ఈ భామ వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం నాగబంధం. లీడింగ్ ప్రొడ్యూసర్ కమ్ డైరెక్టర్ అభిషేక్ నామా డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో పెదకాపు ఫేం విరాట్ కర్ణ హీరోగా నటిస్తుండగా.. ఐశ్వర్య మీనన్ సెకండ్ ఫీమేల్ లీడ్ రోల్ చేస్తోంది. అడ్వెంచరస్ మైథలాజికల్ డ్రామా నేపథ్యంలో వస్తున్న ఈ మూవీ టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.

నాగబంధం నుంచి సురసుర హుక్ స్టెప్ చాలెంజ్‌లో జాయిన్ అవండి.. ఎక్జయిటింగ్ గిఫ్ట్‌లు అందుకోండి అంటూ మేకర్స్ నభానటేశ్ డ్యాన్సింగ్ వైబ్ వీడియోను షేర్ చేశారు. నాగబంధం సినిమాలోని సుర సుర సాంగ్‌కు అదిరిపోయే స్టెప్పులేసింది నభా నటేశ్. సంప్రదాయ లంగావోణీలో హొయలుపోతూ నభానటేశ్ చేసిన డ్యాన్స్ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, నిక్ స్టూడియోస్, తారక్ సినిమాస్ బ్యానర్లపై అభిషేక్ నామా, కిశోర్ అన్నపురెడ్డి, లక్ష్మి ఐరా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న నాగబంధం చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల చేయనున్నారు.

టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా స్థాయిలో సినిమాలు తెరకెక్కించి డెవిల్ తర్వాత అభిషేక్ నామా నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ్ ఆలయాల్లో గుప్త నిధుల ఆవిష్కరణల స్ఫూర్తిగా వస్తోన్న ఈ చిత్రంలో వచ్చే క్లైమాక్స్ ఇదివరకెన్నడూ చూడని విధంగా ఉండబోతుందట. గుప్తనిధులు, వాటికి రక్షణగా ఉన్నట్టుగా అగ్రెసివ్ లుక్‌లో ఉన్న కోబ్రా పోస్టర్ ఇప్పటికే సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.

# నాగబంధం హుక్ స్టెప్ చాలెంజ్‌కు రెడీనా..?

### నభానటేశ్

### వెంకీని 'రా ఏజెంట్'గా

# చూపిస్తున్న త్రివిక్రమ్..

### 'ఏకే 47' ఫ్లాష్‌బ్యాక్‌లో భారీ ట్విస్ట్!




**టాకీస్:** విక్టరీ వెంకటేష్ హీరోగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'ఆదర్శకుటుంబం -- హౌస్ నెం. 47'పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం 'ఏకే 47' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా గురించి రోజుకో ఆసక్తికర వార్త బయటకు వస్తోంది. తాజాగా ఈ చిత్ర ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌కు సంబంధించిన ఓ క్రేజీ అప్డేట్ సినీ వర్గాల్లో వైరల్ అవుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో వెంకటేశ్ పాత్ర చాలా ప్రత్యేకంగా ఉండబోతోందట. ముఖ్యంగా ఫ్లాష్‌బ్యాక్‌లో వెంకీ 'రా ఏజెంట్' పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. అయితే సాధారణ స్పై థ్రిల్లర్‌లా కాకుండా, ఈ పాత్రకు ఓ ప్రత్యేకమైన లోపాన్ని జోడించి దర్శకుడు త్రివిక్రమ్ కథను డిజైన్ చేశాడట. వెంకటేశ్ పాత్రకు దృష్టి లోపం ఉంటుందని, అలాంటి పరిస్థితిలో కూడా ఒక రా ఏజెంట్‌గా ఆయన ఎలా మిషన్లు పూర్తి చేశాడు? ఎలాంటి ఛేజ్‌లు చేశాడు? అనే అంశాలను పూర్తి ఎంటర్‌టైనింగ్, థ్రిల్లింగ్ శైలిలో చూపించనున్నారని సమాచారం.

ఈ కాన్సెప్ట్ ఇప్పుడు ప్రేక్షకుల్లో మరింత ఆసక్తిని పెంచుతోంది. త్రివిక్రమ్ సినిమాల్లో ఎమోషన్‌తో పాటు వినోదం, స్టైలిష్ ట్రీట్‌మెంట్ ఎలా ఉంటాయో తెలిసిందే. ఇప్పుడు అదే శైలిలో యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, స్పై డ్రామా మేళవింపుతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ కీలక పాత్రలో కనిపించనున్నాడు. 'మీర్జాపూర్' వెబ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న దివ్యేందు శర్మ ఈ సినిమాలో తీవ్రవాదిగా నటించబోతున్నట్లు సమాచారం. ఆయన పాత్ర కథలో కీలక మలుపులకు కారణమవుతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి.

అలాగే హీరోయిన్‌గా శ్రీనిధి శెట్టి నటిస్తోంది. భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ హారికా అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తోంది. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక వెంకటేశ్ -- త్రివిక్రమ్ కాంబినేషన్ అంటే ప్రేక్షకులకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. గతంలో త్రివిక్రమ్ రచయితగా పనిచేసిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' చిత్రాలు వెంకీ కెరీర్‌లో క్లాసిక్ హిట్లుగా నిలిచాయి. ముఖ్యంగా ఆ సినిమాల్లో కనిపించిన కామెడీ, ఫ్యామిలీ ఎమోషన్స్ ఇప్పటికీ ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు ఎన్నో ఏళ్ల తర్వాత వీరిద్దరూ కలిసి పనిచేస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ హైప్ ఏర్పడింది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా సాగుతుండగా, ఈ చిత్రాన్ని దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో పాటు యాక్షన్ థ్రిల్లర్ అంశాలు కూడా ఉండటంతో 'ఏకే 47' వెంకటేశ్ కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

# మనసు మాట వింటాను

### శోభిత ఆసక్తికర కామెంట్స్



**టాకీస్:** తానెప్పుడు తన మనసు చెప్పిందే వింటానని నటి శోభితా ధూళిపాళ్ల అన్నారు. తాజాగా ఒక ఇన్‌స్టా పోస్ట్‌కు రిప్లై ఇచ్చిన శోభిత పరిస్థితులు ఎలా ఉన్నా ఎప్పుడూ అంతరాత్మ మాట వినాలని సూచించారు. "పరిస్థితులు ఎలా ఉన్నా సరే.. మన మనసు చెప్పే వాటికే ప్రాధాన్యతనివ్వాలి. నేను అలా విన్నప్పుడే నా జీవితంలో ఎన్నో అర్థవంతమైన క్షణాలను ఆస్వాదించాను. కొన్ని సార్లు కష్టంగా అనిపించినా ఎప్పుడూ అంతరాత్మ మాటలనే నమ్ముతాను. మనసు మాట వినకుండా చేసిన పని ఏదీ కలిసి రాలేదు. ఆ విషయం నాకు తెలుసు. ఎప్పుడూ మనల్ని మనం గౌరవించుకుంటూ ముందుకు సాగాలి. జీవితం నదిపై సాగే ఒక చిన్న ప్రయాణం లాంటిది. ప్రతిదాన్ని ఆస్వాదించాలి" అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ రిప్లై వైరల్ అవుతోంది.

ఇక ఈ ఏడాది ప్రారంభంలో 'చీకటిలో' వెబ్ సిరీస్‌తో పలకరించిన శోభిత ధూళిపాళ్ల.. ప్రస్తుతం పా రంజిత్ దర్శకత్వంలో 'వెట్టువం' అనే తమిళ సినిమాలో నటిస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఇది సిద్ధమవుతోంది. పెళ్లి తర్వాత ఆమె నటిస్తున్న మొదటి తమిళ చిత్రం ఇదే కావడం విశేషం.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.